ప్రజాశక్తి

Vol. 2, no. 91

(Apr. 6, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 91

(Apr. 6, 1947)

Bejavāḍa, 1947

Regd. No. 4486 | 12 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 6-4-47 ఆదివారం [సంచిక 91

రేవారివద్ద 15 గ్రామాలు ధ్వంసం

లాహోర్, ఏప్రియల్ 4

మతకలహాలు తీవ్రంగా చెలరేగి రేవారీ ప్రాంతంలో (ఢిల్లీ రాష్ట్రప్రాంతంలోపది) 15 గ్రామాలు పూర్తిగా ధ్వంస మైనాయనీ, ప్రాణాలు, ఆస్తులు సర్వనాశనం అయినాయనీ తెలుస్తున్నది. పరిస్థితులింకా చల్లారలేదనీ, వెంటనే మిలటరీ సహాయం అవసరమనీ రేవారీ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్, గవర్నరును కోరింది.

ఐక్యకృషి, పరస్పర సహాయం

జిన్నా-వైస్రాయి సమావేశం

సంప్రదింపులలో ప్రథమదశ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

నేటి ఉదయం 11 గంటలకు లీగు అధ్యక్షుడు మిస్టర్ జిన్నా వైస్రాయిని కలుసుకున్నారు. జిన్నా వైస్రాయి సమావేశం దాదాపు రెండుగంటలసేపు జరిగింది.

సంభాషణలింకా ప్రథమదశలో ఉన్నట్లు తెలుస్తున్నది. మరికొన్నిసారులు వైస్రాయి మిస్టర్ జిన్నాను కలుసుకుంటారు. సంప్రతింపులతర్వాత జిన్నా బయటకురాగానే, "ప్రతి రోజూ మిమ్ముల్ని కలుసుకోవాలని అనుకున్నాను" అని వైస్రాయి అనగా "పూర్తిగా నేను మీచేతుల్లో ఉన్నాను" అని జిన్నా సమాధానమిచ్చాడు.

ఆదివారంరాత్రి జిన్నా తన కుమార్తెతో పాటు వైస్రాయితో విందులో పాల్గొంటారు.

వైస్రాయిని చూచేముందు లీగు అధ్యక్షునితో తాత్కాలికప్రభుత్వంలోని లీగుసభ్యులు సంప్రతించారు.

గాంధీజీ వైస్రాయిని నిన్న కలుసుకొని రెండుగంటలసేపు సంభాషించారు.

షారీర్-వైస్రాయి సమావేశం

ఇండోనీషియా ప్రధాని డాక్టర్ షారీర్, పండిత నెహ్రూ, ఇందిరాగాంధీ ఈ రోజు రాత్రి వైస్రాయి విందులో పాల్గొంటారు.

షారీర్-గాంధీ సమావేశం

డాక్టర్ షారీర్ ఈరోజు మధ్యాహ్నం గాంధీజీతో సంప్రతించారు. నెహ్రూ, ఖాన్ అబ్దుల్‌గఫూర్‌ఖాన్‌గారలు కూడ ఆసంప్రతింపుల్లో పాల్గొన్నారు.

గాంధీజీని తాను రౌండ్‌టేబిలు సమావేశమప్పుడు ఒకసారి చూచాననీ, తానప్పుడు విద్యార్థిగా ఉంటిననీ షారీర్ విలేఖరులకు తెలియజేశాడు. ఈ సమావేశం రాజకీయమైనదికాదని ఆయన చెప్పాడు.

ప్రజారక్షణచట్టం రద్దుచేసి అరెస్టయినవారిని విడువకుంటే రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమ్మె

మద్రాసురాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు తీర్మానం

మద్రాస్, ఏప్రియల్ 4

నిన్నటి సాయంకాలం మద్రాస్ రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సమావేశంలో మద్రాసు ప్రజారక్షణచట్టాన్ని వెంటనే రద్దుచేసి, డిటెన్యూలందరనూ విడిచిపెట్టకపోతే రాష్ట్రవ్యాప్తమైన కార్మికసమ్మె జరుపుతామని తీర్మానించారు.

మరొక తీర్మానంలో అంథొనీపిళ్లై (బకింగ్‌హామ్ మిల్లుకార్మికుల నాయకుడు)ను అరెస్టు చేయడాన్ని నిరసించారు.

రాయబారకమిటీ

చక్కరయ్యచిట్టియార్, రామానుజం, సి. ఆర్. కె. శర్మ మొదలగు 16 మందితో ఒక వుపసంఘాన్ని నియమించారు. ప్రభుత్వాన్నీ, మద్రాసు లేబర్‌యూనియన్ కార్యవర్గాన్నీ కలుసుకొని, బకింగ్‌హాం మిల్లు సమ్మెను త్వరలో అనుకూలంగా పరిష్కరించడం ఈకమిటీకి వొప్పచెప్పారు.

బకింగ్‌హాం మిల్లుసమ్మె

మద్రాసు లేబర్‌యూనియన్ ఉపాధ్యక్షులు వీర్‌స్వామిగారి అధ్యక్షతను పెరంబూర్ బారక్సువద్ద బకింగ్‌హాం మిల్లుకార్మికుల సమావేశం జరిగింది. టి. వి. కల్యాణసుందర మొదలియార్‌గారు ఆర్. దిసిల్వా (సిలోన్) అంథొనీపిళ్లై విడుదలకోరుతూ ఉపన్యసించారు.

మద్రాస్ మేయర్ రాయబారం

మార్చి 28 న జరిగిన కార్పొరేషన్ కౌన్సిలర్ల సభలో నిర్ణయించబడిన ప్రకారం మద్రాస్ మేయరు టి. సుందరరావునాయుడు కార్మికమంత్రి రాజన్‌ను నిన్న కలుసుకొన్నారు. బకింగ్‌హాం మిల్లుసమ్మె పరిష్కారాన్నిగూర్చి మాట్లాడారు.

ఆంధ్రరాష్ట్ర సమస్యపై

ఆంధ్రులంతా ఏకముకావాలి

మద్రాస్, ఏప్రిల్ 4

నేడు మద్రాసులో తియ్యారు కుమారరాజాగారి అధ్యక్షతను ఆంధ్రమహాసభ ప్రత్యేక సమావేశం జరిగింది. ఆ సభలో అధ్యక్షులు ఈ విధంగా ఉపన్యసించారు:

మనం ఎంతో కాలం నుండి రాష్ట్ర ప్రత్యేకతకు ఆందోళన చేస్తూన్నా సాధించలేకపోయాం. ప్రకాశంపంతులుగారిమీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. చివరకు ఆయన ప్రధాని కాకుండా పోయారు. ఇప్పుడు బి. యన్. రావుగారు ఒక సూచన చేస్తున్నారు. దానివలన తెలుగువాళ్ళకు మరి కొన్ని వుద్యోగాలూ, మంత్రాంగాలూ లభిస్తవేమోగాని, అసలు ఆంధ్రరాష్ట్రం లభించనే లభించదు. రాజ్యాంగ సభలో 'ఏ' గ్రూపు రాజ్యాంగాన్ని నిర్ణయించేటప్పుడు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సన్నాహం చేయడం అవసరం. రాష్ట్ర నిర్మాణ విషయంలో ఆంధ్రులలోని రాజకీయాభిప్రాయభేదాలు అడ్డం రాకూడదు. ఆంధ్రులు ఏకీభావంతో ఆందోళన చేయవలసిన సమయం వచ్చింది.

చల్లపల్లిలో అరెస్టులు

చల్లపల్లి, ఏప్రియల్ 3

నాదెళ్ళవారిపాలెం గ్రామస్తుడు కామ్రేడ్ కంఠంనేని రాజబాబయ్యగారిని ఏ కారణం చెప్పకుండానే పోలీసులు చల్లపల్లిలో అరెస్టు చేశారు. వీరిని డిటెన్యూగా తీసుకుపెడతారని తెలుస్తోంది.

పెదప్రోలు చెరువులను ఆక్రమించుకోడానికి చల్లపల్లి జమీందారు చేస్తున్న ప్రయత్నాల ఫలితంగా ఇదివరకు జరిగిన అరెస్టులు కాక తిరిగి కామ్రేడ్ దావ ఉమామహేశ్వరరావు, శ్రీ అది వెంకటస్వామి, శ్రీ నందివ వెంకట్రామయ్యగార్లను అరెస్టుచేశారు.

బెంగాల్ విభజనకు రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం

కొన్ని జిల్లాలను అస్సాంతో కలపాలట

కలకత్తా, ఏప్రిల్ 4

నేడు బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సమావేశమై బెంగాల్ విభజన కోరుతూ తీర్మానించింది.

"నేడు బెంగాలులో వున్నది ఒక మత సంస్థయొక్క ప్రభుత్వం. బ్రిటిష్‌ప్రభుత్వం వెళ్ళిపోయే ముందు అధికారం వారికి వప్పచెప్పకూడదు. కేంద్రంతో కలిసి వుండాలనుకొనే బెంగాల్ భాగాన్ని విడదీసి వారిని కేంద్రంతో కలియనివ్వాలి."

ఒకవేళ ప్రస్తుత మంత్రివర్గంకూడా కేంద్రాధికారంలోవుండాలనుకున్నా ఈ 3 షరతులు నెరవేర్చకపోతే విభజన జరపవలసిందేనన్నారు. షరతులివి. (1) బెంగాల్ ఎన్నికలవిధానం సంయుక్త నియోజక వర్గాల పద్ధతికి మార్చాలి. (2) వయోజనులందరకూ వోటు హక్కు వుండాలి. (3) అల్పసంఖ్యాకులకు రాజ్యాంగంలోరక్షణ వుండాలి.

అంతిమాధికారం వొప్పచెప్పేలోపున బెంగాల్‌లో రెండుప్రాంతాలు రెండు మంత్రివర్గాల ఆధీనంలో పాలన జరగాలని కూడా కమిటీ అభిప్రాయం తెల్పింది.

తూర్పు బెంగాల్‌లోనూ, తూర్పు-దక్షిణ (ఆగ్నేయ) బెంగాల్‌లోనూ వున్న కొన్ని ప్రాంతాలు-గారో పర్వతప్రాంతం, చిట్టగాంగ్ ప్రాంతం మొదలయినవి కేంద్ర యూనియన్‌లో వుండడానికే అభిప్రాయపడుతున్నాయనీ, వారికాసౌకర్యం కలిగించేటందుకై అవసరమైతే వారి ప్రక్కనే అంటివుండి కేంద్రంతో చేరదలచిన మరే రాష్ట్రంతోనైనా కలపవలసిందనీ కమిటీ వేరొక తీర్మానం చేసింది.

కేంద్ర శాసనసభలోని బెంగాలీ హిందూ సభ్యుల ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

కేంద్ర శాసన సభలో బెంగాల్‌నుండి ఎన్నుకోబడిన హిందూ సభ్యుల తరపున శ్రీయుత లక్ష్మీకాంత మైత్ర ఒక ప్రకటనను స్వయంగా వైస్రాయి, గాంధీజీ, కృపలానీ, నెహ్రూ, తదితర తాత్కాలిక ప్రభుత్వ సభ్యులకు, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకు అందజేశారు. బెంగాలును కేంద్ర యూనియన్ స్వాధీనంలో స్వతంత్ర రాష్ట్రంగా చేయాలని కోరారు. మధ్యకాలంలో రెండు మంత్రివర్గాల ఆధీనంలో రెండు ప్రాంతీయ పాలనలు నెలకొల్పాలనీ, రెంటికీ గవర్నరు ఒకడే వుంటాడనీ ప్రకటన కోరుతూంది.

ఇండొనీషియా యువజన ప్రతినిధులకు స్వాగత మివ్వండి

విద్యార్థి సంఘాలకు హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ఇండొనీషియానుండి వచ్చిన యువజన ప్రతినిధులు 7 గురు భారతదేశ పర్యటనం చేసేటందుకై అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ యొక్క ఆహ్వానంమీద ఢిల్లీ నుండి బొంబాయికి బయలుదేరారు.

ఇండొనీషియా యువజన ప్రతినిధులకు స్వాగతమిచ్చేటందుకై విద్యార్థి సంఘాల సన్నిషిగా సనిచేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి కామ్రేడ్ అన్నదాశంకర భట్టాచార్య ప్రకటిస్తున్నారు.

ఆశియాదేశాల స్వాతంత్ర్యాన్ని రక్షిస్తుంది

వీట్-నామ్, ఇండొనీషియా నాయకుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రియల్ 5

అఖిల ఆశియా దేశాల మహాసభకు ఇండోచైనా, ఇండొనీషియాలనుండి వచ్చిన ప్రతినిధివర్గాల నాయకులు డాక్టర్ ట్రాన్‌వాన్‌లు ఆన్, డాక్టరు అబూ హనీఫాగార్లు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"పెట్టుబడిదారీ దేశాల వలస పద్ధతులు ఆశియా దేశాలలో మరల వేళ్ళు పాతుకొనకుండా చేయడానికై ముఖ్యంగా కొన్నిపనులు చేయవలసివుంది.

(1) మిత్రరాజ్య సమితిలో సభ్యత్వమున్న దేశాలు సెక్యూరిటీ కౌన్సిలు ముందు వలసదేశాల ప్రజల సమస్యను, అందులో ముఖ్యంగా వీట్‌నామ్ సమస్యను చర్చించేవాలి

మారిపల్లికులను గుర్తించండి

(2) ఆశియాఖండ దేశాలు వీట్‌నామ్, ఇండొనీషియా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను గుర్తించాలి.

(3) ఆశియా ప్రజలను నెన్నో కష్టాల పాల్జేస్తూన్న విదేశీయ సేనలను తొలగించడాన్ని ఆశియాదేశాలు వెంటనే అమలు జరపాలి.

(4) సామ్రాజ్యవాద దేశాలు ఇండో-చైనా, ఇండొనీషియాలకు అదనపు సైన్యాలను చేరవేయకుండా ఆశియాదేశాల ప్రజలు ఆటంకపరచాలి.

(5) ఇండొనీషియా, వీట్-నామ్‌లలో సామ్రాజ్యవాదులకు విరుద్ధంగా పోరాటం జరుగుతూన్న రంగాలన్నింటికీ ఆశియా జాతులు, ప్రజలు వైద్యసహాయం, వలంటీరు దళాలూ పంపించాలి.

"ఆశియా దేశాలు ఒకదానికొకటి సాయపడగలవనీ, ఆ పరస్పర సహకారాన్ని సాధించగలమనీ, ఆశియా దేశాల మహాసభ మాలో విశ్వాసాన్ని కలిగించింది. అదేగనక జరగకపోతే ప్రపంచంలో శాంతి, అభ్యుదయం అనేవి ఎప్పుడూ ప్రమాదావస్థలోనే ఉంటాయి."

"అఖిలాశియా సంస్థను నిర్మించడంలో మంచిపనే చేశాం. కాని చేయవలసిందికాదాలా వుందని మా అభిప్రాయం. ఆశియా ప్రజలు మేల్కొన్నారనీ, వారు పూర్తిగా స్వతంత్రులు కావడానికే కోరుతున్నారనీ, వలస రాజ్యాంగ పద్ధతిని సాధ్యమైనంత త్వరలో నిర్మూలించ దలచారనీ ప్రపంచానికి చాటుతున్నాం.

"అఖిలాశియా సంస్థలోని దేశాలన్నీ ఒకటి గుర్తించాలని మా కోరిక. ఐక్యకృషి పరస్పర సహాయంద్వారానే ఆశియాదేశాల స్వాతంత్ర్యాన్ని పెద్ద పెద్ద దేశాలచేత అంగీకరింప చేయగలం.

"నాగరిక దేశాలన్నీ వలస పరిపాలనా విధానం మానవజాతికి ద్రోహం అని అసహ్యం తెలుపుతున్నా, ఆ వలస పాలనాపద్ధతి అంతరించడంలేదని వీట్‌నామ్ ఇండొనీషియాలవేపు చూస్తే అవగత మవుతుంది. పైగా అది వెనకటికన్నా నిగూఢంగా ఎక్కువ తెలివితేటలతో అమలు జరుపబడుతూంది దాని బారినుండి రంగుజాతులు బయటపడాలంటే సమైక్యత, సహకారం అవసరం.

"నవీన పద్ధతులతో నిర్బంధించి పాలించే ఎత్తుగడలతో సామ్రాజ్యవాదులు తమ వలస నీతిని, పీడనా పద్ధతిని సాగించుచున్నారు. కాని వలసదేశాలు, అర్ధస్వతంత్రదేశాలూ, కొన్ని స్వాతంత్ర్యం సాధించినా ఐక్యత లేకుండా వున్నాయి. ఫలితంగా శాంతి, స్వాతంత్ర్య రక్షణ, ప్రమాదంలో పెట్టుకుంటున్నాయి

వలస నీతి కొత్తపుంతలు తొక్కుతూంది

"వీట్‌నామ్ ప్రజలు ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని నిర్మించుకొన్నారు. కాని ఫ్రెంచి సామ్రాజ్యవాదులు సైనికబలంతో ప్రజాభీష్టానికి విరుద్ధంగా తమ తొత్తులను పదవులలో పెట్టి ఇండోచైనాలో శాంతి నెలకొననీయకుండా అడ్డుతగులుతున్నారు. ఇండొనీషియా ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకొన్నారు. కాని డచ్చిసామ్రాజ్యవాదులు తమ ఆయుధబలంతోనూ, అంతర్జాతీయ పెట్టుబడిదారీవర్గం ఇచ్చిన ధనసహాయంతోనూ వెలువడదీవుతూనూ, మండలీనివ్వి "ప్రాచ్య ఇండొనీషియా ప్రభుత్వం" అంటూ ఏర్పరచారు

"సామ్రాజ్యవాదుల కొత్త ఎత్తుగడలు ఆశియాదేశాల స్వాతంత్ర్యానికి, శాంతికి, అభివృద్ధికి, ప్రపంచ క్షేమానికి చాలా అటంకాలు.

"ఏదేశమైనా స్వతంత్రం సాధించాలంటే విదేశీ ప్రభుత్వాన్ని ఎదిరించడంలో ఆ దేశ ప్రజలు కూడగట్టుకోగలశక్తిమీద ఆధారపడి వుంటుంది. పొరుగుదేశాల తోడ్పాటు, సహకారం విదేశీ ప్రభుత్వాధికారం త్వరగా అంతరించడానికి తోడ్పడతాయి.

"ఇరుగు పొరుగు దేశాలూ, పెద్దదేశాలూ సామ్రాజ్యవాద దేశాలను సంతృప్తిపరచేటందుకై చేసే ప్రయత్నాల ఎంతవ్యర్థం కాగలవో వీట్-నామ్ పరిస్థితులు స్పష్టంగా తెలుపుతున్నాయి. పరస్పర సహకారం వలస యుద్ధం వ్యాపించకుండా భయపడ పనిలేదు. అవిధంగా చేయడంవలన వలస రాజ్యాక్రమణ నిరోధించబడుతుంది. వలస దేశాలకు స్వతంత్రం లభిస్తుంది. రంగుజాతులకు, ఆశియాకు న్యాయం కలుగుతుంది. అభివృద్ధి ఏర్పడగలదు."

మనమంతా ఏక కుటుంబీకులం

సుల్తాన్ షారీర్ రేడియో ఉపన్యాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

నేటిరాత్రి ఆలిండియా రేడియోలో ఇండొనీషియా ప్రధాని సుల్తాన్ షారీర్ ఉపన్యసిస్తూ ఇలా చెప్పారు:

"అంతరంగికంగానూ, బాహ్యంగానూ కూడా అవాంతరాలు గడిచి భారతదేశం త్వరలోనే స్వతంత్రం పొందగలదని ఆశిస్తున్నాం.... మేము వేలకొలది మైళ్ళదూరం నుంచి వచ్చినా పరాయిదేశం వచ్చినట్లనిపించడంలేదు. ఒకేఒక కుటుంబానికి చెందిన వారి మధ్యకు వచ్చినట్లేవుంది. ఆశియా దేశాల మహాసభ ఆదర్శాలమీద మాకుగల విశ్వాసాన్ని చూపడానికే మేమిక్కడకు వచ్చాం. వచ్చినపని వ్యర్థంకాలేదు ఆశియా దేశవాసులం ఇలాకలుసుకోవడం ఇదే మొదటిసారి. మనం అంతా శాంత్యభివృద్ధులతో కూడిన మానవ ప్రపంచ నిర్మాణానికి కలిసి పనిచేద్దాం."

పంజాబు సమస్య విభజనతో పరిష్కారం కాదు

దేశాన్ని చీల్చాలనే బ్రిటిష్ కుట్ర మాత్రమే ఫలిస్తుంది

కాంగ్రెస్ వర్కింగుకమిటీ తీర్మాన సమీక్ష

మతకలహాగ్నితో మాడిమసిఅవుతున్న పంజాబు శిథిలాలలోనుండి రాష్ట్రాన్ని విభజించాలనే ప్రతిపాదన అవంఖ్యాకంగా బయలుదేరాయి.

పంజాబును ముస్లింముస్లిమేతర ప్రాంతాలుగా విభజించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకూడా వాంఛించింది

భారతదేశం ఏకంగా ఉండాలనే వారిలో ప్రముఖులైనవారే, భారత విభజనకు ఎందుకు అంగీకరించవలసి వచ్చింది?

మతవాదాన్ని తీవ్రంగా ప్రతిఘటించేవారే మతాన్నిబట్టి విభజించడానికి ఎందుకంగీకరించారు?

ఈ ప్రశ్నలను వేసుకొని వాటికి సమాధానం ఇచ్చుకోక తప్పదు.

పంజాబు సిక్కులూ, హిందువులూ పాకిస్తాన్ ఏర్పడుతుందేమోనని భయపడుతున్నారనడంలో సందేహం లేదు. విదేశాల్లో ఉద్యోగాల్లో ఉన్న మతప్రాతినిధ్య సూత్రాన్ని విద్యావంతులైన హిందూ మధ్యతరగతివారు చూచారు. అందుకు విరుద్ధంగా చిరకాలంనుంచీ పోరాడారు. ఈ బ్రిటిష్ నిర్మితమైన ఉద్యోగ మత ప్రాతినిధ్యాన్ని పాకిస్తాన్‌కు 'మాదిరి'గా భావించారు క్రమక్రమంగా వారు పాకిస్తాన్‌కు తీవ్ర వ్యతిరేకులయ్యారు.

యుద్ధకాలంలోను, యుద్ధానంతరమూ బెంగాలు, సింధు, సరిహద్దు రాష్ట్రాల్లోని లీగు మంత్రివర్గాల ప్రవర్తన ఏకాయకీగంవారి సందరిని వణికిపోయేట్టు చేసింది.

పంజాబులోనే ఎన్నో ఏండ్లుగా భూస్వాముల యూనియనిస్టుపార్టీ రాజ్యం చేసింది దాని పాలన కలుషపూరితమైనది. వారి పోలీసు రాజ్యంలో పంజాబీ ప్రజలు బాధలు భారతదేశమంతటా బయటపడినవి.

చాలకాలంనుంచీ యూనియనిస్టు పార్టీ పంజాబులోని ముస్లింలీగుగా ఉన్నది. ఆ పార్టీ ప్రధాని సికందర్ హయ్యత్ తన ముస్లింయూనియనిస్టులందరితోపాటు లీగులో చేరాడు.

పాకిస్తాన్ భయం

సికిందర్, బిజర్ లపోలీసురాజ్యంలో పాకిస్తాన్ చవిచూచిన పంజాబులోని హిందువులు సిక్కులు పాకిస్తాన్ అంటే భయపడడంలో ఆశ్చర్యమేమున్నది?

1945 లో లీగు యూనియనిస్టులనుండి విడిపోయినతర్వాతనే, తాము అసహ్యించుకునే యూనియనిస్టు ప్రభుత్వానికీ, ముస్లింలీగుకూ ఉన్నభేదాన్ని వారు గుర్తించారు.

అతర్వాత పంజాబులో కొత్తరకం ఆందోళనమయింది.

పౌరహక్కులకోసం, కాంగ్రెసు సభ్యుల ఇతర రాజకీయఖైదీల విడుదలకోసం, ఆజెండా లీగ్‌లోనూ, బయటాకొత్తలీగుపార్టీకాంగ్రెస్‌తో కలసి ఆందోళన సాగించింది.

అందుతోపాటు పశ్చిమ పంజాబులోని ముస్లిములలో లీగుసాగించిన ఆందోళన వారి సామ్రాజ్య వ్యతిరేక వాంఛకు రూపం తీర్చి సంఘటిత పరచింది.

అఖిలభారత రంగంలో ఉన్న విభేదాలు తొలగిపోయి, కాంగ్రెసు లీగులు పంజాబులో ఐక్యతతో సవిచేసి యూనియనిస్టుపార్టీని దానితర సామ్రాజ్యవాదసాధనంను విధ్వంసం చేస్తారనుకున్నారు. దేశానికంతకూ మార్గదర్శులవుతారని అనుకొన్నారు కానీ అది కానేపోలేదు.

పంజాబు ప్రజలు - హిందువులు, ముస్లిములు, సిక్కులు కూడ — ఎన్నికలలో ఇందుకు సమాధానమిచ్చారు. అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ లీగులను ఎన్నుకొని యూనియనిస్టుపార్టీకి ఎంతఅధికారులు అందచున్నప్పటికీ తొలగించివేశారు.

ప్రజాశక్తిమూలిక పొదు అన్నా కాంగ్రెస్ లీగు సంయుక్త మంత్రివర్గంకోసం పంజాబు ఎదురుచూచింది. కాని, సంప్రతింపుల ప్రారంభంలోనే అఖిలభారత రాజకీయాలనుండి పంజాబు వేరువడలేదని స్పష్టపడిపోయింది.

మౌలానా అజాదు ప్రోద్బలంతో కాంగ్రెస్, లీగు మంత్రివర్గ నిర్మాణాన్ని విరోధించేందుకై సామ్రాజ్యవాద దాసులైన యూనియనిస్టులతో చేరేందుకుకూడ అంగీకరించింది.

కాంగ్రెస్ యూనియనిస్టు కలయికనైవ సభగా కాంగ్రెస్ వర్కింగుకమిటీకి విన్యాసులు వచ్చాయి. ఇక్కడ వివరాలలోనికి పోవనవసరంలేదు. కాని ఆ మంత్రివర్గ పాలనలోని ఒక ప్రధాన లక్షణాన్ని గుర్తించవచ్చు. 1937 నుండి 1946 వరకున్న యూనియనిస్టు మంత్రివర్గ ప్రధానలక్షణాలైనపోలీసు రాజ్యం, లంచగొండితనం, ఉద్యోగాలలో బంధుత్వానికిప్రాముఖ్యం, ఇవన్నీ చెక్కుచెదరకుండా కొనసాగాయి.

కాంగ్రెస్‌వాదుల అసంతృప్తి

కాంగ్రెస్ అనుచరులు, సామాన్యప్రజలందరికి మంత్రివర్గంపై అసహ్యం కలిగింది. కాని యూనియనిస్టులతో విడిపోవాలన్న వాంఛను గట్టిగా ప్రకటించనీకుండా కాంగ్రెస్ నాయకులు అటంకపరుస్తూ వచ్చారు. ఇలా చేస్తే లీగుమంత్రివర్గం ఏర్పడుతుందని,అందువల్ల భారత దృష్ట్యా పాకిస్తాన్‌వాంఛ బలపడుతుందని కాంగ్రెసు నాయకులు తమ అనుచరులను భయపెట్టారు.

కాంగ్రెసు బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించి, గ్రూపింగు సమస్య ప్రాధాన్యతకు రాగానే, యూనియనిస్టులకు, ఏ యేండకా గొడుగు పట్టే అకాలీలకు, కాంగ్రెసు చాల సౌకర్యాలిచ్చింది. ఎందుకంటే కాంగ్రెసు లీగులకు మధ్య 'బి' గ్రూపులో వారిదే కీలకస్థానం, వారెటు మొగ్గితే అటు బలమేర్పడుతుంది.

ఇలా పార్టీలకు పోటీని సున్నితంగా ఉంచి తయారుచేసిన పాసు బ్రిటిష్ ప్రణాళికను కాంగ్రెసు అంగీకరించడంతో ఏర్పడిన విచారకర ఫలితమేయిది.

కాని ఇవన్నీ ఇలా ఉన్నప్పటికీ దేశంలోని ఇతర భాగాల్లోలాగా మతకలహాలు కొన్ని నెలలవరకు రాలేదు. అయినా మరా వేళలేమో క్రమంగా పెరిగిపోతున్నవి. ఇందులో వివిధపార్టీలలో మార్పులు త్వరత్వరగా జరిగాయి.

ఆర్థిక సంక్షోభం మూలంగా భూస్వాములకు వ్యతిరేకంగా ముస్లిం రైతులు సంఘటితమవుతున్నారు. ముస్లిం కార్మికులు త్వరత్వరగా సంఘటితమై, సంయుక్త సంఘాలలోని గుర్తిస్తూ వచ్చారు. ముస్లిం కార్మిక సంఘాలు ఏర్పరచాలనే లీగు అభివృద్ధి నిరోధక విధానాన్ని విచ్ఛిన్నం చేయసాగారు.

లీగు నాయకుల భీతి

ముఖ్యంగా భూస్వాములైన లీగు నాయకులు భయభ్రాంతులయ్యారు. తమ ఎన్నికల ప్రణాళిక సంగతి యెత్తడం మానివేశారు. తమ రైతులపై తమ పెత్తనం రక్షించుకొనేందుకు మత విద్వేషాలను రెచ్చగొట్టజూచారు. భూస్వాముల పీడనకు వ్యతిరేకంగాచేసే పోరాటాన్నుండి రైతులను, లీగుసేనతో మత పోరాటంపైపు త్రిప్పజూచారు.

కాంగ్రెసును లొంగి ఉంచి బలపరుస్తూ వచ్చిన అనుచరవర్గంలో కూడ మార్పు జరిగింది. పంజాబు కాంగ్రెసులోని ముఖ్యులలో విసుగెత్తి, కాంగ్రెస్ మంత్రివర్గం అవలంబించిన దాసపాలన అసమర్థత తెలిసి పోవడంవల్ల వారు చాలవరకు మితవాదులలోకి వడిపోయారు. యువకులలో త్వరత్వరగా రాష్ట్రీయ స్వయం సేవక సంఘం వ్యాపించింది.

కాంగ్రెస్ బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించడంతో, కాంగ్రెస్ అనుచరుల దృష్టి బ్రిటిష్‌వారినుండి మరలింది. లీగును ప్రధాన శత్రువుగా పరిగణించసాగారు. కాంగ్రెస్, గ్రూపింగు సూత్రాన్ని అంగీకరించడంవల్ల తప్పనిసరయిన పాకిస్తాన్‌నుంచి తమ్ము రక్షించుకోవాలంటే, ఒక్క రాష్ట్రీయస్వయం సేవకసంఘమే గతి అన్న దృష్టి పంజాబు హిందువులకు కలిగింది.

ఇవన్నీ తెలుసుకోవడం ఎందుకవసరమంటే, ఈ పరిస్థితులలోనే లీగు ఉద్యమం, మతకలహాలు వచ్చింతర్వాత, నేడు కాంగ్రెస్ వర్కింగు కమిటీ పంజాబును విభజించాలన్న వివాదాన్నిచ్చింది.

ఇది కొత్త వివాదం కాదు

ఇదికొత్తవివాదంకాదు. సమయానుకూలవాదులూ, మతవాదులూ అయిన అకాలీలు కొన్నేళ్ళనుండి "ఆజాద్ పంజాబ్" అంటూ ఒక ప్రణాళికను చెబుతూ వచ్చారు.

పంజాబును విరంతుకంగా రెండుగా చీల్చాలని ఆ ప్రతిపాదన కోరుతుంది: ఒకటి ముస్లిం మెజారిటీగల పడమటి పంజాబు; రెండోది మిగతజిల్లాలన్నీ (ముస్లిం మెజారిటీగల రెండు జిల్లాలు కూడ కలిపి) కలిసిన ప్రాంతం. ఇలా కలపడంవల్ల మొత్తం ప్రాంతంలో హిందువులు 40 వంతులు, ముస్లిములు 40 వంతులు, సిక్కులు 20 వంతులు ఉంటారు.

హిందూ ముస్లిముల విభేదాలను ఉపయోగించుకొని ఈ కృత్రిమంగా నిర్మితమైన రాష్ట్రంలో సిక్కులే నిజమైనపాలకులు కావచ్చుననిసూచిస్తూ, అకాలీలు సిగ్గులేకుండా ఈ 'అజాద్ పంజాబ్'ను గూర్చి తమ అనుచరులకు నూరిపోశారు.

కాని పంజాబు ప్రజలు దీనికంగీకరించలేదు. సిక్కులలో అధిక సంఖ్యాకులు అకాలీలకు వ్యతిరేకంగా కాంగ్రెసుకు, కమ్యూనిస్టులకు ఎక్కువవోట్లిచ్చారు. (స్థానాల సంఖ్యమాత్రం కాంగ్రెస్‌కన్నా అకాలీలదే ఎక్కువయినప్పటికీ)

పాకిస్తాన్‌ను గూర్చిహిందువులకు, సిక్కులకు ఎంత భయమున్నప్పటికీ పంజాబీలు తామందరూ ఒకేజాతి అని, ఒకే భాషమాట్లాడేవారు రాష్ట్రమంతటా అన్నిమతాలవారూ చెల్లాచెదురుగా కలసిపోయి ఉన్నారని గుర్తించారు. అందువల్లనే అజాద్ పంజాబ్, ప్రజలను ఆకర్షించలేదు.

పంజాబు విభజనను సూచించే రాజాజీ ప్రతిపాదననుకూడ కాంగ్రెస్ ప్రజలు ఇష్టపూర్వకంగా అంగీకరించలేదు.

కాని నేటినిరంకుశోద్యోగుల ఎత్తుగడకు ఫలితంగా చెలరేగిన మతకలహాల సమయములో తిరిగి ఆపాత విభజన నినాదాన్ని దెచ్చారు. విపరీతంగా బయలుదేరిన రాక్షస హింసకు ఇదొక్కటే పరిష్కారమార్గమని ఆ నినాదాన్ని గట్టిగా పట్టుకున్నారు. అది లేనిదే ఈ దురంతాలిక ఆగిపోవని భావించారు.

ఇది గత్యంతరంలేని అభావ పరిష్కార మార్గమనే సంగతిని కాంగ్రెసు వర్కింగు కమిటీ దాచడంలేదు. విభజన తనకేమాత్రం ఇష్టంలేదు. కాని మరొక మార్గమేమిటని ప్రతి కాంగ్రెసువాదీ అంటాడు.

అట్లీ ఫిబ్రవరి 20 వ తేదీ చేసిన ప్రకటన ప్రకారం అధికారాన్ని ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తారు. ఇందులో పాకిస్తాన్ దాదాపు తప్పనిసరి అయిపోతుంది. అలాంటప్పుడు ఏదో సాధ్యమైనంత భాగాన్ని పాకిస్తాన్‌లోకి పోతుండా ఎందుకు రక్షించుకోరాదు? అని ఆ కాంగ్రెసువాది అంటాడు.

ఈప్రతిపాదనను సమర్థించేందుకు బ్రిటిష్ ప్రణాళికను కాంగ్రెస్ నాయకులు ఉదహరిస్తున్నారు. తనకు ఇష్టంలేనిది ఏ ప్రాంతాన్నిగాని ఏ గ్రూపులోనూ చేర్చము అని బ్రిటిష్ ప్రణాళిక హామీని ఎత్తిచూపుతున్నారు. ఈ ప్రతిపాదనలో "ప్రజాతంత్ర" సూత్రం వున్నట్లు చెప్పుకుంటున్నారు

మరి లీగు నాయకులు తీవ్రంగా ఈ విభజనను తన మతదురహంకార కారణాలతో ప్రతిఘటిస్తున్నారు. అనేదిస్పష్టమే. కానిపంజాబు ప్రజలందరూ ఒక్కటే అన్నమౌలికవాదిపై తాము విభజనను కూడదంటున్నట్టుగా నటిస్తున్నారు.

మత దురహంకారానికి సహాయం

కాంగ్రెస్ వర్కింగుకమిటీ తీర్మానాన్ని అకాలీ నాయకులూ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారూ తూర్పు పంజాబులో మతకలహాలు రేపేందుకు ఉపయోగించారు. ఆ ప్రాంతమంతా కొట్లాటలు చెలరేగాయి.

కాబట్టి వర్కింగుకమిటీ తీర్మానం కేవలం మతకలహ జ్వాలలను వ్యాపింపజేసేందుకు మతదురహంకారులకే తోడ్పడింది.

మతకలహాలను ఆపేందుకే వర్కింగు కమిటీ తీర్మానం ప్రధానోద్దేశమయితే అది విఫలమయినట్టే

మరి ఈ ప్రతిపాదన పాకిస్తాన్ రాకుండా చేయగలదా?

అలా పాకిస్తాన్‌ను అటంకపరచలేకపోవడమే గాక అసలే కాంగ్రెస్ వర్కింగుకమిటీ తీర్మానంలోనే భారతదేశ విభజన ఇమిడి ఉన్నది

రమేశచంద్ర

ఆ విభజన నేటి పరిస్థితుల్లో ఎలా పరిణమిస్తుందో స్పష్టమే. ఇండియా వాయవ్య సరిహద్దులో (బి గ్రూపు) బ్రిటిష్ సైనిక కేంద్రం నిర్మితమవుతుంది. అక్కడి "స్వతంత్ర ప్రభుత్వం" అనే దానితో బ్రిటన్ "సంధి" చేసుకొనే ఆ పని చేస్తుందని ప్రకటించే మాటలో నిజమైన అర్థం అందరికీ తెలియనే తెలుసు.

కనీసం 'ఏ' గ్రూపయినా కనీసం కాంగ్రెస్ ఇండియా అయినా స్వతంత్రంగా ఉంటుందని కాంగ్రెస్‌వాదులు ఊహించుకుంటున్నారు.

వాస్తవ పరిస్థితిని గుర్తించడానికి వారు నిరాకరిస్తున్నారు. 1948 జూన్ నాటికి 'ఏ' గ్రూపును బ్రిటిష్‌వారు వదిలిపోతారని వాదానికి మాత్రమే అనుకున్నప్పటికీ బ్రిటిష్ సేనావాహిని మననెత్తిన కూచున్నప్పుడు ఇక స్వతంత్ర మనేదేముంటుంది?

నిజస్థితేమంటే బ్రిటిష్ ప్రణాళికను నిరాకరించేందుకు కాంగ్రెస్ ఒప్పుకోవడంలేదు. ఇక ఆ ప్రణాళికను అమలు జరపాలంటే అసలు దేశవిభజనను ఒప్పుకోక తప్పదు.

పడమటి పంజాబులో జరిగిన దారుణ దురంతాలతో ఇంతకుముందెన్నడూ లేనంతగా పంజాబు హిందువులు, సిక్కులు ఉద్రేకం చెందారు. రావల్పిండి డివిజన్‌లో జరిగిన హత్యలు, లూటీలు పాకిస్తాన్ ఎటువంటిదో నిరూపిస్తున్నదని చెప్పడంలో వారు అలాంటి పాకిస్తాన్‌నుండి తప్పించుకొని బయటపడాలని చూస్తున్నారు.

మత ప్రాతిపదికపై విభజన చేయాలన్న ప్రచారం మూలంగానే పడమటి పంజాబులో ఘోర హత్యలు జరిగాయి. అలాంటప్పుడు తమ్ము రక్షించుకొనడానికి ఆ విభజనే మార్గమనుకోడం సరిగాదన్నది స్పష్టంగా కనిపిస్తూనే వుంది.

సుభమయ జీవనంకోసం హిందూ, సిక్కు సోదరులతో కలిసి రాష్ట్రమంతటా పోరాటం సాగిస్తున్న సామాన్య ముస్లిం ప్రజానీకాన్ని, రైతులను, కార్మికులను, వారు జ్ఞాపకం చేసుకోవాలి.

సుభమయ జీవనంకోసం తమ సోదరులైన హిందూ, సిక్కు గుమాస్తాలతోను, ఉపాధ్యాయులతోను, రైతులతోను కలిసి పోరాటం సాగించినట్టి, ఇంకా పోరాటం సాగించడానికి సిద్ధంగా వున్నట్టి ముస్లిం గుమాస్తాలను, ఉపాధ్యాయులను, రైతులను వారు జ్ఞాపకం చేసుకోవాలి.

వారే పన్నాగాన్ని భగ్నం చేయగలరు

వారే నిజమైన పంజాబీలు యావత్ భారతదేశ దాస్యానికి కారణమయ్యే విభజనను భగ్నంచేయగల శక్తి సామర్థ్యాలు వారికే ఉన్నవి.

పంజాబు ముస్లిం లీగులోని అభ్యుదయ వర్గాలు తాము సామాన్యప్రజానీకానికి చేసిన వాగ్దానాలను జ్ఞాపకం చేసుకోవాలి. మరొకవైపు తమ నాయకులలోని అభివృద్ధి నిరోధకుల మాటలను త్రోసివుచ్చి కార్మికులు రైతులవైపు మరలాలి. వారిని ముస్లిం హిందూ సిక్కు సంయుక్తవర్గ సంస్థలు నిర్మాణానికి పూనుకోవాలి. అదొక్కటే పంజాబు మతకలహాగ్నిలో భస్మమైపోకుండా కాపాడగల ఏకైకమార్గం.

"పంజాబు ఒక్కటే (హిందూస్థానీ మాట్లాడే అంబాలా డివిజన్ తప్ప) రాష్ట్రం మేమంతా పంజాబీలం" అని సంఘటిత కార్మికవర్గ సంస్థలూ, కొత్తగా సంఘటితులైన మధ్యతరగతి ఉద్యోగులూ నినాదమివ్వాలి. (మిగతా 12 వ పేజీలో)



బ్రిటిష్‌వాడి కత్తిపసందు

మా దేహాన్నేకాదు - మా మాతృభూమినికూడా చీల్చింది - అని మతోన్మాదులు

చిన్న కథ

బతకలేక బడిపంతులు

లక్ష్మీకాంత మోహన్

యెందుకో తెలీదు. తెలవు దొరికిందనో, యింట్లోని 'కుచేల నృత్యం' దాటికి తట్టుకోలేకనో - మరెందుకో - నా మిత్రుణ్ని చూడాలనే కోరిక కలిగింది (అంతేగాక కొంచెం పనిగూడా వుండి లెండి).

"నీకెందుకు నే వస్తేనరిగా, ఎల్లుండి గడియారం ఆరుకొట్టకముందే రెక్కలు కట్టుకొని నీదగ్గర వాల్తాను. సరా?" మా ఆవిడకి మాటయిచ్చి బజారుకు బయలుదేరాను. పెద్దలవద్దకి, స్నేహితులవద్దకి (వుద్యోగస్థులవద్దకి గూడా అనుకోండి) వెళ్ళేప్పుడు ఏదన్నా ఫలంగానీ, పైసాగానీ పట్టుకెళ్ళమన్నారు గాబట్టి, చౌకగా దొరికే నారింజకాయలు కాయ అణాన్నరచేసి ఓ డజనుకొన్నాను.

ఆ సంచి చేత్తో పట్టుకొని బస్సుకోసం 'ప్రాకారం' పట్టాను. ఎంత శ్రమౌతూంది. చెమట పూరుతూంది. ఈ చిరాకును పోగొట్టడంకోసం మన పట్నం వీధులకి అలంకార భూషణం" అయిన సన్నని చెత్తా, చెదారాల్తోకూడిన దుమ్ము ముఖంనిండా, ముక్కుల్లోకి "గులాం" కొడుతూంది. కూర్చొనేవారూ, కూచోలేక నుంచునేవారూ, నుంచోలేక పడిచేవారూ, పడుస్తూ విసుగుతో ముఖం చిట్లిస్తూ అటూ యిటూ చూస్తూ యెవరినో లంకించుకొని బాతాఖానీ కొట్టేవారూ - రకరకాలవారు - ఆ బస్సు స్టాండువద్ద - ప్రసవిస్తూన్నామెభర్తమంత అదుర్దాతోనూ, హడావిడితోనూ వుంటాడో - అలా వున్నారు. ఎన్నో అవస్థతుల్తో తట తట కొట్టుకుంటూ వచ్చి బస్సు ఆగింది. వొక్కసారిగా అంతా ఆ బస్సుమీద కలియబడ్డాం. నేను కొంచెం వెనకపట్టంవల్ల ఖాళీ దొరకలేదు. (ఏ ముసలాణ్నో దబాయించి లాగేసి కూచుందామన్నంత కోపంవచ్చింది.) ఈలాంటిసమయంలో ప్రాణాయామంనే దృవవాణ్నయ్యి వుంటే యెంత బాగుండేది. చక్కగా గాలి బిగేట్టి, నెట్టి, లోపల చేరేవాణ్నిగదా అనుకొంటూ పక్కనేవున్న వో గోడపీదని కూచున్నా.

ఇంతలో ప్రజా మంత్రులు, ప్రజా రాజ్యం, అంటూ వో కుర్రాడు పత్రిక అమ్ముతున్నాడు. 'వా పా దె' అనుకొంటూ కాలక్షేపంకోసం వో పేపరు కొని. వొక కన్ను బస్సుస్టాండువైపు పెట్టి, రెండోకంటితో చదవసాగేను.

ఆఖరికి యెట్లాఅయితేయేం మిట్ట మధ్యాహ్నపు వేళకి ఖాళీ దొరికింది యెంతో శరీర పరిశ్రమచేస్తూ, వాగ్బాణాన్ని చూపెట్టగా.

నాకెదురుగా నోసందు ముత్తయిదు కూచుని అదేపనిగా నావంక చూస్తోంది. నాకర్థం కాలేదు. బస్సుల్లోనూ, రైళ్ళల్లోనూ యెక్కినప్పుడు వొకవిధమైన దనువూ చురుకుదనమూ పుట్టుకొస్తాయి. అలాంటి దనువుతోనే—

"మామ్మా! యెక్కడికెళుతున్నావు?" అని అడిగాను.

"ఇంటికిరా నాయనా. పన్నెరగవూ! మీ నాయనగారి బావమరిది భావమరిదికి మాఅమ్మాయి అడబిడ్డ నిచ్చారు...." పచ్చని ముడుతలు పడిన ముఖాన్ని యింకా ముడుతలు పడేస్తూ, పెదిమలు తెరవకుండా చిరునవ్వు నవ్వుతూ, పొరలు పోయిన కళ్ళతో నా ముఖంలోకి చూసింది.

ఇకనేమి చెప్పటానికితోచక "నువ్వా మామ్మా పాలపాడు నుంచికాదూ వస్తూంట!?" అని తెలివిగా ప్రశ్నించాను. కాని నాతెలివి తెల్లారింది.

"కాదునాయనా యీ బెజవాడనుంచే"

ఇక అసలే తోచక, "వుహూఁ" అన్నాను.

ఆమె మళ్ళీ అందుకొంది. "మా అబ్బాయి-కిష్టుడు-ఇక్కడేవుంటున్నాడు. అందుకని చూసిపోదామని వచ్చా...."

"వుద్యోగమా?"

"వుద్యోగంకూడానా నాయనా! మా బతుక్కి అదిగూడానా? వాళ్ళ నాయన వేదాలు నేర్చుకోనియ్యమని యెంత చెప్పినా వినకుండా, నే నే పట్టుబట్టి కాలేజీ చదువు చెప్పించా. మరి ఇప్పుడే మన్నా నాలుగురాళ్ళ నౌకరీ దొరుకుతుందా అంటే అది వల్లమాలైంది. దాని కోపమే తిరుగుతున్నాడు. ఇక్కడ మేనమామవద్ద వుండి పగలల్లా తిరిగి వస్తాడు ఆ అయ్యవద్దకూ యీ అయ్య వద్దకూ...."

"మన చేతుల్లో యేముంది మామ్మా! అంతా కాలమహిమ!" అని యెనభై యేళ్ళ ముసలాయన అన్నట్లు అన్నాను.

"బాగా అన్నావు బాబూ, నూరేళ్ళాయుస్సు. లేకపోతే యిదివరకు - నా చిన్నతనంలో - యేదు తరగతులు చదివినవాళ్ళకు చక్కని వుద్యోగాలు. మరి ఇప్పుడెంత చదువుకొన్నా యెంగిలిస్తరాకు విలువన్నా లేదయ్యే"

"అంతే, అంతే, యేం చేస్తాం?" యింకా కొంతసేపు నా పెళ్ళి, భార్యా, పిల్లలూవద్దనించి, కొబ్బరినూనె, అగ్గిపెట్టెలు వరకూ మాట్లాడుకొన్నాం నాలుగైంది. కదిలిస్తూ, యెత్తేసికొడుతూ అపూరు తీసికొచ్చింది బస్సు.

"వస్తా మామ్మా" అని దిగాను.

ఇరుకుగానూ, ఎగుడు దిగుడుగాను వున్న సందుగొందులుదాటి, ఆ యింటి వద్దకొచ్చాను. అదో పెంకుటిల్లు. ఇల్లు నేసి యెన్నేళ్ళయిందో గాని పగిలిన పెంకులూ, కర్రముక్కలూ, గుడ్డపేలికలూ, యెండిన ఆకులూ—ఆ ఇంటికప్పు మీద చిందరవందరగా వున్నాయి. ఎవరో ముసలాయన అరుగుమీది మంచంమీద పడుకొని వున్నాడు. తలుపు తెరచేవుంది. తెలీటం కోసం దగ్గేను. ఆయనకు వినపడవట్లుంది గడప యెక్కబోయేప్పుడు నన్నుచూసి "ఎవరువారూ?" అని కొద్దిగా తలయిటు తిప్పేడు.

మర్యాదపూర్వకంగా "నేనేనండీ" అన్నాను.

"నువ్వటోయ్ సుబ్బారావూ!" అన్నాడు బలవంతంగా లేస్తూ.

"లేదు తాతయ్యా! నేను సోమయాజుల్ని...."

"వోహో మువ్వెట్రా! యిట్రా, యిట్రా, పెదవముసలితనం. కళ్ళకన బడవు. హమ్మా! వడుం పెటుక్కుమంది. యిట్రా...."

నేను మంచంమీద కూచున్నా.

"యేరాబాబూ రెండు సంవత్సరాలైనా కనపడావుకావు?

"ఆ....యేమీలేదేఁ వద్దామంటే తీరుతుందా, వస్తుందా?"

ఈ సంభాషణ యెందువల్ల మార్చదలిచాడో యేమో—

"సంతానమూ యేసన్నా?" అని అన్నాడు.

"యిద్దరు ఆడపిల్లలూ, వొక మగపిల్లాడూ"

"ఆహా....సరే....అయ్యో....నా మతిపోను. కాళ్ళకి నీరన్నా యివ్వలేదు" అని నీళ్ళుతెచ్చియిచ్చాడు—నా మిత్రుడి భార్యతలుపుచాటునవగంవరకూ వొదిగి.

"అంతా బావున్నారా?" అని పరామర్శించింది. సన్నగానూ, నీరసంగానూ పాలిపోయివున్న ఆమెనిచూస్తే నాకు ఆశ్చర్యం కలిగింది. రెండేళ్ళనాడు బొద్దుగా చక్కగా వుండేది. యెంతలో యెంతమార్పు!

"ఆ అంతా బాగున్నారు"అన్నాను.

"పిల్లలు బావున్నారా?" తల్లికొక్కదానికే సహజమైన దానితో ప్రత్యేకంగా అడిగింది.

"ఆహాఁ"

"అక్కయ్యగారు...?"

"ఆఁ అదే బాగు...."

"యెరగంది యేముందిలే నాయనా. యిద్దరు పిల్లలు పుడితేనే యీ కాలపువారు అరవైయేళ్ళ ముసలమ్మకంటే వుస్సురుమంటా వుంటారు. యేమిటో కాలం, ఆ! ఆ కాలపువారు చేరెడేసి కళ్లూ, చెయ్యెత్తుమనుషులూ...."మధ్యలో తాతయ్య అందుకొని యేమిటేమిటో చెప్పేడు.

పొద్దుకూకింది. చీకటిపడింది. భోజనాదికాలు ముగించి, ఆరుబయట ఆయనా నేనూ మంచాలమీద కూచున్నాం.

"అయితే తాతగారూ! యిందాక సుబ్రమణ్యం యెక్కడికో వెళ్లారంటిరే. యెక్కడికి?"

"యెక్కడికేమిటి? వాడి అవస్థ...."

ఇంతలో ఐదారుగురు పిల్లలు ఏదో కీచులాడుతూవస్తూ, కొత్తగా వచ్చిన నన్నుచూసి గోలఆపారు.

"ఆ పిల్లలు బడిపిల్లలా తాతయ్యా? ప్రైవేటు యేదన్నా...."

"బడిపిల్లలూగాదూ బండలుగాదూ మావాడి కొడుకులు. యేమోలే నాయనా ఇంత కమ్మటిముద్దతో పొట్ట నిండక పోయినా, యీ పిల్లల్ని చూసైనా పొట్ట నిండుతుంది. దరిద్రుడికి పిల్లలూ, ధనవంతుడికి డబ్బులూ అంటే ప్రేమ...."

"అయితే మన సుబ్రమణ్యం జీతం పెంచారా?" మర్యాదకోసం మాత్రమే యీప్రశ్న అడిగాను. లేకపోతే పెంచేదీ, పెంచందీ నాకు తెలీదుగనకనా!

"ఆజీతం సంగతేమోగాని, మా తలల్లో పేలూ, మంచాల్లో నల్లులూ, పెరిగినయ్యి. ఏదికొనబోయినా ఆకాశం ఎక్కి దిగనంటూందే! అయినా వాటి తప్పేముంది? అబ్బాయి, నువ్వేమన్నా అనుకో. నేనుమాత్రం వుండబట్టలేక పోతున్నా. ఇదిగో విను. చెంబుపట్టుకొని, భిక్షందేహి అని యిల్లిల్లూ తిరిగి వాడికి చదువు చెప్పించానే! యెందుకు జ్ఞానంలేకపోవాలి? ఈయనకు కాంగ్రెసా? ఆ గాంధీగారెవరో బయలుదేరి దేశానికి సూలకూడు తిని పిస్తూంటే యీ బ్రాహ్మణముండా వాడు పోనా? అప్పుడు — అదేమిటీ — సత్యాగ్రహమా — అది చెయ్యనా? దాంతో ఉద్యోగం దొరక్క అడుక్కొని తినడమా? పెద్దముండా వాణ్ణియిదినేను మన బ్రాహ్మణీకానికి తగదన్నానుగా. వినరాదూ? అప్పుడుభూడు. యీయన కాంగ్రెసువారేగా పెత్తనం చేసేది? యీయన మొహం చూశారా? మాటకటామనోవయూఁబాలూ....మరేమనకో మాకు....అగ్గిపెట్టెలు, కొబ్బరినూనె. యేది కొందామన్నా భగ్గుమని మండుతుందెనే! యిదేనా కాంగ్రెసువారిమేలు? చెప్పు? మేము కానిదేశంలో....వడి చస్తుంటిమే! ఎవరువింటారు? ఇంటి అద్దె, చాకలి, మంగలి - ఇవన్నీ గడిచేదెట్లా?....ఆ?....అదీనూ...."

"అదిగాదు తాతయ్యా. చేస్తారంటలే...." పూరికినే అన్నామఅమాట.

"ఎప్పుడూ? యేదీ? వెనకటి కొహడు చచ్చేదాకావుంటే పెళ్ళిచేస్తానన్నాడుట అలావుంది వీరిచెయ్యటం! అదీనూ....మరీ....అదేమిటీ — అసెంబ్లీ అంట దానిలో నేనువుండాలంటే నేను వుండాలని జంఝాలు త్రెంపుకుంటున్నారట. వీరేనాచేసేది? యిదిగో....వీళ్ళో గనక అన్నాను. ఎక్కడన్నా అనేవు సుమా! మనకెందుకొచ్చినపీడ. సరేగానీ....యేంచేస్తున్నావు?"

"తాలూకాఫీసులో గుమాస్తా"

"మంచి వుద్యోగవేఁ"

"నా శ్రాద్ధం, చెప్పుకుంటే సిగ్గుచేటు"

"అదేంటి నాయనా?"

"వచ్చే డబ్బుల్తో వురిత్రాడు కొనుక్కొని వురిపోసుకుందామన్నా చాలవు. వుద్యోగమన్నమాటేగాని కదిల్తే కంపు."

"అవున్రాబాబూ, ఇదంతా చూస్తావుంటే వీర వసంతరాయుడు పుట్టాడని నాకు మట్టి సందేహంగా వుంది"

"అక్కర్లేదు. మన దేశంలో వీర వసంతరాయుళ్ళు యిప్పటికే బోలెడంత మంది వున్నారు"

"ఏమోలే నాయనా, చివరికి యెట్లా రాసివుందో అట్లా అవుతుంది. ఖర్మ తప్పుతుందా? మావాడు........"

తాతయ్య యీ మాట అనేసరికి నా మనస్సులో ఎందువల్లనో వొక్కసారిగా సత్యాగ్రహ దినాలు జ్ఞప్తికొచ్చాయి.

ఆరోజు ఎర్రని అగ్గి మాడ్చిపారేస్తూంది. చెట్లూ, చేమలూ, మనుషులూ, యిళ్ళు - వొకటేమిటి - అన్నీ కుత కుత వుడుకుతున్నాయ్ ఆ వేడికి.

"మన గాంధి దేవుని మీరంతా
మనమున దలచి,
కనుడు అదే భరతమాత
కొర్కెలతో నిలచి"

ఈ పాట ఆ వూరేగింపుతోపాటు బజారుగుండా దూసుకుపోతూంది. సుబ్రమణ్యం గొంతెత్తి పాడుతున్నాడు. తేవురించిన ముఖాల్తో మిగతావారు ఆ పాటను అందుకుంటూన్నారు. ఇంతలో ఫట్.... ఫట్.... పోలీసు లాఠీలు ఊరేగింపుపై బడ్డాయి. పోలీసులు గాంధీ టోపీలు లాగి కాళ్ళతో మట్టగిస్తూన్నారు. బూతులు తిడుతున్నారు. వుమ్మేస్తూన్నారు. దానికొక్కటే జవాబు "గాంధీకి జై, కాంగ్రెసుకూ జై".

సుబ్రమణ్యాన్ని వో లావుపాటి పోలీసు కానిస్టేబులు చచ్చేట్లు బాదాడు. అతని ఖద్దరులాల్చీ చిరిగిపోయింది. లాఠీతో నండ్లమీద పొడిదాడల్లేవుంది. నోటివెంట రక్తం కారుతూంది. పెదవులు చిట్లిపుచ్చివున్నాయి, కాని చేతిలోని జెండాపట్టు మాత్రం వదల్లేదు.

తర్వాత అతనికి జైలు. బయటికొచ్చినాక నానా అగచాట్లూపడి బడిపంతులయ్యాడు.

అలాంటి సుబ్రమణ్యం — కాదు — యిలాంటివారుతమనంస్థఅయినకాంగ్రెస్ పరిపాలనలో యీ నికృష్టస్థితిలోవున్నారంటే యేమనాలి?

తాతయ్య మళ్ళీ చెప్పసాగాడు.

"నేను వద్దురా అంటాను. మా సుబ్రమణ్యం యిప్పటికీ ఆ కాంగ్రెసును వదిలిపెట్టనంటాడు. యేమిటేమిటో చెబుతాడు, నాయనా....శాస్త్ర మువ్వన్నా చెబుదూ! యిదుగో చూడూ! పగలల్లా ఆటల్లో పిల్లల్తో వేగివెనరాతూంటాడు. సాయంత్రం యింటికొచ్చేసరికి అన్నీని, యిన్నీని వేధించుకుతింటాడు. ఆ పని తప్పీ! యింట్లోకి, యిన పెళ్ళికి మధ్యదకి....? పైగా ఆడపిల్లలు.... దవేట్‌కన్యా' అని యెవిమి.... ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చెయ్యకపోతే.... లైతే నీళ్ళదంతా తగులబడిపోయ్ మన బ్రాహ్మలు ఘొల్లుమంటారు. చేద్దామంటే డబ్బేది? ఇటు చూద్దామంటే ఆంజనేయులవారి వాలం పెరిగినట్టు అన్నిటికి ధరలు పెరిగే! పూర్వంలో.... ఆ ఆంజనేయులస్వామి..మహాసుబాహుని లంకాదహనం చేసినట్టు యీ పెరిగిన ధరలు మన కొంపల్నీ, మనల్నీ కాల్చేస్తున్నాయి. యెవరువింటారు? యెవరికిచెబుతాము. సరే!....కానీఅన్నీ ఆ ఆయీశ్వరుడే...."

నాకు యేమిచెప్పాలో తెలియలేదు. యెల్లుండి వెళ్ళేకంటే రేపు వెళ్ళడమే మంచిదనుకొన్నాను. నేను వచ్చిన పని (అది మీకు చెప్పదల్చలేదు) అయిపోయినట్లనుకొన్నాను. యే మూల వినబోయినా ఆర్తనాదం! యెటుచూడబోయినాలంచగొండితనం,నిరుద్యోగం,బ్లాకుమార్కెట్టు,పోలీసులు, దరిద్రం గుద్దురిమి చూస్తున్నాయి. ఏమిటిమందు?

"ఇంతకీ సుబ్రమణ్యం యెందుకు పోయాడో చెప్పావుకావు" అని అడిగాను. "యెందుకేమిటినాయనా. ఇవాళ ఆదివారం బడిలేదు. రాగిచెంబుతీసుకొని భిక్షానికి పోయాడు. ఈరాత్రి యెక్కడుంటాడో .... యెక్కడంటాడో .... పడుకో యిక...."

బతకలేకపోతే బడిపంతులురాబాబూ అని అనుకున్నాను.

ఇంట్లోపిల్లలు ఆమెనేదో యేడ్పింతున్నారు. యింకా నిద్రపోతుండా. దొడ్లోంచి కీచురాళ్ళ దీనారావం వినవస్తోంది. మధ్యమధ్య ఒక 'యిలకోడి' వెక్కియేడుస్తూంది. తాతయ్య దగ్గుతూ పడుకొని వున్నాడు. అరుగుమీద దీపపు బుడ్డి నిదానంతో సద్దులేకండా యెర్రని కాంతిని వదుల్తూంది

బయటివించి మంచాలుతెచ్చి అరుగుమీద వేసికొన్నాం. అర్ధరాత్రయింది. బయటికారుచీకట్లోంచి బుయ్ మనే నాదం వస్తోంది. చీకటి, కటికచీకటి. అంధకారం, నాకు నిద్రరాలేదు. కళ్ళల్లో ఏదో యిసకపెట్టి రుద్దినట్లుగా బాధగావుంది. కణతలమీద నాడి గిజగిజ కొట్టుకొంటూంది. మలేరియా రోగికన్నా నీరసం యెక్కువై నా శరీరం వెచ్చని గాలి వదుల్తూంది. సన్నని జిల్లుమనిపించే చలిగాలి బయటివించి రాసాగింది.

ఎన్నో ఆలోచనల్తో కిందుమీదు అవుతూ కొంచెం మగతగావుంది నావని. ఇంతలో యెవరో వచ్చారు. నామంచం వద్ద నుంచున్నారు. నా ముఖంలోకి చూస్తున్నారు. ఆ చూపు తీక్షణతకి కళ్లు నులుముకొని చూసేను. సుబ్రమణ్యం ఖద్దరు లాల్చీ రాగిచెంబుతో వున్నాడు. నలభైయేళ్ళకే వడిలిపోయిన ముఖం. చప్పిబుగ్గలు. యెత్తైన దవుడయెముకలు. దించుకుపోయిన కళ్లు. నవ్వుని మెడపీటితో వున్నాడు నా మిత్రుడు. కాని యేదో దీక్షను చూపుతూన్న దృష్టితో నా మిత్రుడు — కాంగ్రెసువాది—బతకలేక బడిపంతులయినాడు. 'ప్రజారాజ్యం' లో దరిద్రంలో మునకలేస్తూ నా వంక చూస్తూన్నాడు.

1939లో ప్రారంభమయిన రెండవ ప్రపంచ మహాయుద్ధం 1945 మధ్యలో ముగిసింది. ప్రపంచాన్నంతా తమ దోపిడీ పరిపాలన క్రిందకు తెచ్చుకుందా మని కలలుగని లొంగని సర్వనాశనానికి దారితీసిన జర్మన్, జపాన్, ఇటలీ ఫాసిస్టు ప్రభుత్వాలు తుడుచుకుపోయాయి. ప్రపంచాన్ని ఈ ఫాసిస్టు బానిసత్వం బారిపడకుండా అహర్నిశలు! ప్రాణాలను సహితం తెగించి, తమ తమ మాతృదేశరక్షణకు, ప్రజాస్వామిక ప్రభుత్వాలను కాపాడటానికి త్యాగం చేసిన కోటానుకోట్ల వీరయోధులకు ప్రపంచ ప్రజాకోటి ఋణపడివుంది.

యుద్ధం ముగిసింది. యుద్ధకాలంలో పెంచబడిన సైన్యాలు శాంతికాలంలో అనవసరం. అందుచే సహజంగా శాంతి సైన్యానికి కావలసిన వారినివుంచి, మిగతా వారినందరిని ప్రభుత్వాలు సైన్యాల నుండి విడుదలచేశాయి. చేస్తున్నాయి. యుద్ధకాలంలో శత్రువుతో ఢీకొంటానికి మందుగుండుసామానులాగ వాడబడిన మాజీసైనికులు విడుదల చేయబడగానే కొన్ని దేశాలలో దేనికీ పనికిరానివారై పోతున్నారు. దానికి మన భారతదేశమే తార్కాణం....ప్రపంచ ఫాసిస్టు శక్తులను దునుమాడి, యుద్ధంలో దాదాపు 70 లక్షలమందిని కోల్పోయి ప్రజల స్వాతంత్ర్యాన్ని నిలబెట్టిన సోవియట్ రష్యా తన వీరపుత్రులను, వీరనారీమణులను అసమానమైన ఆదరణతో గౌరవించింది: కాపాడింది. ఈ చిన్న వ్యాసంలో యీ రెండు దేశాలలో మాజీసైనికుల స్థితిగతులు వివరించబడ్డాయి.

సోవియట్ రష్యాలో మాజీ సైనికులకు దివ్యాదరణ

భారతదేశంలో యమయాతనలు

భారతదేశంలో

యుద్ధానంతరం సైన్యంనుండి విడుదల చేయబడినవారు 10 లక్షలకు మించరు. యుద్ధనిర్వహణకు తోడ్పడిన పరిశ్రమలనుండి, యితర కార్యక్రమాలనుండి యింకా దాదాపు 50 లక్షల వరకు విడుదల చేయబడుతున్నారు. వీరిమీద ఆధారపడిన కుటుంబాలతో గూడ అంచనా వేస్తే భారతదేశము యుద్ధానంతరం రెండుకోట్లపైగా ప్రజలు నిరుద్యోగరాక్షసి కౌగిలిలో పడబోతున్నారు. ఆరేండ్లు యుద్ధసేవతర్వాత వీరికినాడు స్థావరం లేదని పట్టణ వీధులలో ఉద్యోగాలకొరకు, తిండికొరకు ముష్టెత్తుకొనే దుర్దశకు పాల్పడుతున్నారు. విపరీతమైన ధరలు, అవసరమైన దినుసుల బ్లాక్‌మార్కెట్లు - యిక నిరుద్యోగుల

1945 జూలైలో భారతప్రభుత్వం ఏర్పరచింది. అసలు యిదొక శాఖంటూ ఒకటుందని భారత కార్మికసంఘాలకు తర్వాత సంవత్సరానికిగాని తెలియలేదు. కార్మికసంఘ ప్రతినిధులతో మాజీ సైనికులకు ఉద్యోగాలు కల్పించే వ్యవహారం చర్చించటానికి ప్రథమసమావేశం 1947 జనవరిలో జరిగింది. చూడండి, ఎంత వేగంలో పనులు నడిచాయో!

ఇక 1945 జూలై నుండి ఈ డిపార్టుమెంటు చేసిన కృషి—

(1) సైన్యంనుండి విడుదల కాబడిన 10 లక్షలమందిలోనూ వివిధ కేంద్రాలలో 4,00,000మందిని (అంటే సగానికి తక్కువగా) రిజిష్టరు చేశారు. వీరిలో యీ యిరవై నెలలలోను వుద్యోగాలు యిప్పించబడినవారు షుమారు 80,000. అయితే యీ సంఖ్యలో కార్మికుల సమ్మెలను విచ్ఛిన్నం చేయటానికి కొంతభాగం వినియోగపరచారనేది పాఠకులు మరువరాదు.

(2) ఈ కాలంలో వివిధవృత్తులలో ట్రయినింగు యిప్పించటానికిగాను 11178 కి తరిఫీదు నివ్వగల 98 కేంద్రాలను తెరిచారు. కాని యిప్పుడు 6000 మాత్రం తరిఫీదు పొందుతున్నారు.

దరిద్రం తాండవిస్తూంది. ఎటుచూచినా నిరుత్సాహం, ఆకలి మంటలు, దుర్భర దారిద్ర్యం - ఇవి నేటి భారతదేశ మాజీ సైనికునికి ప్రత్యక్షమయేవి.

సోవియట్ రష్యాలో

యుద్ధంలో ప్రధానపాత్ర వహించిన కార్మిక కర్షక ప్రభుత్వమైన సోవియట్ రష్యావైపు చూడండి. ఏనాడో నిరుద్యోగ పిశాచాన్ని పారద్రోలి, భూతల స్వర్గాన్ని సృష్టించిన అజేయ సోవియట్ రష్యాలో మాజీ సైనికుడు యుద్ధ వీరుడుగా ఆదరణ పొందుచున్నాడు. మిలిటరీ దుస్తులు విడుస్తూండగానే, పౌరజీవితానికి వచ్చేముందుగానే, ఆఫీసునుండి బయటపడే క్షణంలోనే ఉద్యోగం వెంటాడుతునేవుంది. ఉద్యోగాలకోసం అతడు తిరగనక్కరలేదు. ఉద్యోగాలే వెతుక్కుంటూ తిరుగాడుచున్నవి.

నాలుగేండ్ల యుద్ధంలోను సోవియట్ రష్యా అతిపెద్ద నష్టాలకు గురైంది. యంత్రాగారాలు నాశనమయాయి. వ్యవసాయ క్షేత్రాలు పండించ వీలులేకుండా తయారైనాయి. లక్షలాది ఇండ్లు దగ్ధం

టి. వెంకటేశ్వరరావు

ఈ ఆదరణ, ప్రోత్సాహం, సహాయం పారిశ్రామిక రంగంలోనే గాదు. వ్యవసాయక్షేత్రాలలో కూడా అంతే. గ్రామ సోవియట్ మాజీ సైనికులకు యిండ్లు దాగుచేసికొనటానికి, తమ సంసారాలను కుదుటబెట్టుకొనటానికి, తమతోపాటు క్షేత్ర పరిపాలనలో పాల్గొనటానికి సర్వఅవకాశాలు గలిగించారు. ఉచితంగా కలప, సమిష్టిగా అందరు తోడ్పడటం, ఆర్థికసహాయం చేయటం అమితోత్సాహంగా సాగిపోతుంది.

పారిశ్రామిక, సమిష్టిక్షేత్రాల ప్రాంతాలలో 1947 ఫిబ్రవరి 10 న జరిగిన సుప్రీం సోవియట్ ఎన్నికలలో ధైర్యసాహసాలతో మాతృదేశ రక్షణకు పూనుకొన్న అనేకమంది మాజీసైనికులను డిప్యూటీలుగా ఎన్నుకొన్నారంటే ప్రభుత్వం, ప్రజలు చూపెట్టే శ్రద్ధ మనం తెలుసుకోవచ్చు.

విద్యాసౌకర్యాలు

పరిశ్రమల్లో, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో, ఇతర జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో ఉద్యోగాలివ్వటమేగాదు యుద్ధానికిపూర్వం విద్యార్థులుగా వుండి, మిలిటరీలోనికివెళ్ళి తిరిగివచ్చిన వారంతా

యింకా తరిఫీదు పొందుచున్నవారిసంఖ్య 70000 వరకు వున్నారు. యిదివరకంటే వేతనాలు పొందేవారు యుద్ధానికి పూర్వం కంటె నూటికి 20 వంతులు ఎక్కువ సంపాదిస్తున్నారు.

సహకారసంస్థలను స్థాపించి ప్రజోపయోగకరమైన వస్తువుల ఉత్పత్తిసాగిస్తున్నారు. ఈవిధమైన పనులుసాగించే సహకార సంఘాలు యిప్పటికప్పుడే 25000 స్థాపించారు. వీటిలో యితరులతో పాటు 40,000 వికలాంగులుకూడ పని చేస్తున్నారు. వీరు సాధారణ వేతనాలు పొందుటయేగాక, సహకార సంఘాలలో వచ్చే లాభాలు పంచుకుంటారు. తరిఫీదు కాలంలో ప్రభుత్వం ఉచిత యేర్పాట్లు, కుటుంబాలకు అలవెన్సులు గ్యారంటీగా యిచ్చింది. అనారోగ్యంగా ఉన్నప్పుడు సహాయానికిగాను ప్రత్యేక భీమాపద్ధతి ప్రవేశపెట్టబడింది. ఆరోగ్యసదనాలు, వందలాది విశ్రాంతి గృహాలు వీరికొరకు నిర్మించబడినాయి.

సోషలిస్టు సమాజంలో ప్రతి మనిషికి జీవితం సౌఖ్యవంతంగా గడపటం కొరకు సోవియట్ ప్రభుత్వం కావలసిన ఆహార, వస్త్ర, గృహ సౌకర్యాలను ఏర్పరచటానికి మాజీసైనికులు ఎంతో ఉపయోగపడుతున్నారు. విడుదల సర్టిఫికెట్టు పుచ్చుకుంటుండగానే, "మా ఫ్యాక్టరీకి మా వ్యవసాయక్షేత్రానికి" అని అనేకసంస్థలు ఉద్యోగాలివ్వ

కోట్ల నిరుద్యోగుల హాహాకారాన్ని, ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది.

ప్రజాశక్తి చందా

సంవత్సరం చందా	రు. 24—0—0
దినపత్రిక	0—1—0
వారపత్రిక సం॥ చందా	9—0—0
వారపత్రిక	0—3—0

కూడుకోసం, గుడ్డకోసం, జీవితావసరవస్తువులకోసం

మే నెల మొదటి వారంలో బ్రహ్మాండంగా ఆకలి యాత్రలు సాగించండి

జమీందార్ల, మిల్లు యజమానుల, బ్లాక్ మార్కెటుదార్ల నిరంకుశోద్యోగుల చర్యలను అరికట్టాలని విజ్ఞప్తులు అందించండి

ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ

ఆహారం, బట్ట, పంచదార, అగ్గిపెట్టెలు మొదలయిన జీవితావసర వస్తువులు దొరకక ప్రజలు నానాబాధలు పడుతూ ఉన్నారు. యుద్ధంపూర్తి అయి షుమారు రెండు సంవత్సరాలు అయినప్పటికీ, జీవితావసర వస్తువుల కొరత తగ్గుటకు మారుగా నానాటికి ఎక్కువ అవుతూ ఉంది. ధరలు విపరీతంగా పెరిగి పోతూ ఉన్నవి.

తిండికొరత

రాయలసీమలో, ముఖ్యంగా కర్నూలు, కడప జిల్లాలలో, ఈసంవత్సరం పంటలు సరిగా పండలేదు. ధాన్యం నిల్వచేసుకున్న పెద్ద భూస్వాములు బ్లాకుమార్కెట్టులో అధిక ధరలకు అమ్ముతున్నారు. జొన్నలు కంట్రోలు రేటు పుట్టికి రు 240 లు అయితే 470, 750 లకు అమ్ముతున్నారు. బియ్యం రూపాయికి సేరు గూడా దొరకుట లేదు. అందువల్ల బీద రైతులు, కూలీలు, పట్టణప్రజలు తిండిలేక నానాబాధలూ పడుతున్నారు.

బాగా ధాన్యం పండే కృష్ణా, గోదావరి డెల్టా జిల్లాల్లో సైతం అధికవర్షాలవల్లపంటలు తగ్గినవి. ఈజిల్లాల్లోని మెట్ట ప్రాంతాలలోని ప్రజలు తిండిగింజలు దొరకక చాలబాధపడుతున్నారు. ధాన్యం బస్తా రు 20 నుండి 40 వరకూ అమ్ముతూ ఉంది. మాగాని ప్రాంతాలనుండి ధాన్యం బ్లాకు మార్కెటుద్వారా మెట్ట ప్రాంతాలకు పోతూ ఉంది. ఇందువల్ల మెట్ట ప్రాంతాలకు దగ్గరగానున్న మాగానిగ్రామాల కూలీలకుగూడ గింజలు దొరకడంలేదు. బ్లాకుమార్కెట్టు ఈవిధంగానే విజృంభించితే డెల్టా ప్రాంతాల కూలీలుగూడ తిండిగింజలకు అవస్థపడే రోజులు వస్తాయి.

'ఆహార కొరత ఈ సంవత్సరమేగాదు. 1942 నుండీ ప్రతి సంవత్సరం ఏర్పడుతూనే ఉంది. కారణం ఏమిటి? మన దేశం ప్రధానంగా వ్యాపారాత్మక వస్తువులు పండించేది అయినప్పటికీ, ఏటేటా బర్మా, సయాం నుంచి బియ్యం దిగుమతి చేసుకొనేది 1944 లో బర్మా, సయాం, మొదలైన దేశాలను జపాను ఆక్రమించటంతో దిగుమతులు ఆగిపోయినవి. ఈ అవకాశాన్నుపయోగించుకొని దురాశాపరులైన వర్తకులు బ్లాక్‌మార్కెటును సృష్టించారు. బెంగాలు, బీహారు, ఒరిస్సా, మలబారు, ఆంధ్రదేశంలో రాయలసీమ, విశాఖపట్నం జిల్లాల్లో షుమారు 50 లక్షల ప్రజలను తమ పొట్టన బెట్టుకున్నారు. మిగతా ప్రజలను,

ఉత్పత్తి అయ్యేబట్టను అంతా రేషనింగు విధానంలోనికి తెచ్చి ప్రజలకు తగినంత బట్టను అందించడానికి బదులు బ్లాకుమార్కెట్టుకు వ్యతిరేకంగా పాటుబడే ప్రజాసేవకులను జైళ్ళపాలు జేస్తూఉంది.

ప్రభుత్వం యొక్క ఈ ప్రజావ్యతిరేక పాలసీవల్ల, బట్టకరవు నానాటికీ పెరిగిపోయింది.

ఇతర జీవితావసర వస్తువుల కొరత

పంచదార, బెల్లం, అగ్గిపెట్టెలు మొదలయిన వస్తువులు సైతం సామాన్యప్రజలకు దొరకుటలేదు. ఉదాహరణకు అర్ధణా అగ్గిపెట్టె రెండు అణాలకుగూడ దొరకుటలేదు.

బట్టలు, పంచదార, అగ్గిపెట్టెలు వ్యవసాయపనిముట్లు మొదలయిన కంట్రోలు వస్తువుల పంపకానికి ఏర్పాటుచేయబడిన అడ్వయిజరీ కమిటీలు, ప్రజలచే ఎన్నుకోబడలేదు. నిరంకుశోద్యోగులచే పైనుండి నిరంకుశంగా నియమించబడినవే. అందుచే అవి చాలవరకు స్వార్థపరులయిన గ్రామపెత్తనదార్ల బ్లాకుమార్కెటు వర్తకుల ఆధీనంలో ఉన్నవి. ఈకమిటీలు కంట్రోలు వస్తువులను తమ స్వార్థానికి ఉపయోగించడం జరుగుతోంది. అందుచే వచ్చే కంట్రోలు వస్తువులు చాలీచాలకుండా ఉన్నప్పటికీ, అవైనా బీద ప్రజలకు సరిగా అందుటలేదు.

ప్రజల జీవితావసర వస్తువుల సాధనకు మార్గం

తిండి, బట్ట, నూనె, పంచదార, అగ్గిపెట్టెలు మొదలయిన జీవితావసరమైన వస్తువులు ప్రజలందరికీ అందాలంటే, వేరు విరామం లేకుండా సాగుతున్న బ్లాకు మార్కెట్టు నిర్మూలించబడాలి. వాటిని ఉత్పత్తి చేసే రైతులు, కూలీలు, కార్మికులకు న్యాయమైన ధరలు అందాలి. స్వార్థపరుల లాభాలు కట్టబడాలి. అభివృద్ధి నిరోధకమైన జమీందారీ విధానం రద్దు చేయబడాలి. భూమి సాగుచేసే రైతులకూ కూలీలకు ఇవ్వబడాలి. జీవితావసర వస్తువులు అధికంగా ఉత్పత్తి చేయబడాలి. వాటిని ప్రజలచే ఎన్నుకోబడిన సంస్థలద్వారా ప్రజలకు పంపిణీ చేయించాలి.

1. ఆహారసమస్యా పరిష్కారం

నల్లగొండ జిల్లా ప్రజాఉద్యమంలో నూతన దశ

పేదరైతులు, కూలీలు కదులుతున్నారు

రక్తపాతంతో ఉద్యమం అణచడానికి జమీందార్లకు ప్రభుత్వ ఆయుధ సహాయం

నైజాం ప్రభుత్వం నిర్బంధ విధానంతో ఐక్యమయిన తెలంగాణా ప్రజల శక్తిని అణచివేయాలని చూసింది. మిలటరీ దాడు ... ప్రజలు తమ న్యాయమైన పోరాటం వదలి ... నాయకులను పట్టిఇచ్చే ... నైజాం ప్రభుత్వం తలంచింది. కాని ఈ అంచనా పూర్తిగా తప్పని ... ఉంది

ప్రజల పోరాటం అణచివేసి నాశనంచేయ ... జమీందారీ నియంతృత్వం స్థిరపరచ ... తిరిగి ప్రభుత్వం పన్నాగం ... అవి: (1) రహస్య ఉద్యమ ... నాయకులను అరెస్టుచేసి ఉద్యమాన్ని తుడిచి ...

(2) ప్రజా పోరాటాన్ని పెత్తురు ...

(3) జమీందారీవర్గాన్ని ...

జమీందారీ వర్గానికి ఆయుధాలు

కసాయి పనికి మద్దతు

రైతుల సంఖ్య హెచ్చించారు

అధికారుల మార్పు

"మీ ఆస్తి పాస్తుల రక్షణకు కమ్యూనిస్టులను పట్టియండి" పటేల్ పట్వారీలకు హితబోధ

జమీందారుల ఆక్రమణ

మా రాజకీయవిలేఖరి

కాంగ్రెసు ప్రచారకుల కమ్యూనిస్టు వ్యతిరేక ధ్వజం

తమను నమ్ముతున్న ప్రజలకు తీరోదకాలా?

అక్కడొక మాట, ఇక్కడొకమాట

జాగృతప్రజల విజృంభణ

పేదరైతు కూలీలు కదిలారు

వ్యవసాయకూలీల కదలిక

... అలస్యంగా గుర్తించాము — అంతా కలిసి పనిచేస్తాం."

కాని ధర్మాపురంలో వీరు ప్లేటుమార్చి, "ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోయినా, పార్టీలో చేరినా, కష్టాలు తప్పవు. అందుచే కాంగ్రెస్‌లో చేరండి" అని ప్రచారం సాగించారు.

ప్రజా ప్రతిఘటనలకు ప్రముఖత

ఈయనగారే ధర్మాపురంలో ప్రజలు జమీందారీ రౌడీల దౌర్జన్యాలను అరికట్టి వారవహరించుకు పోతున్న సొత్తునుస్వాధీన పరచుకొన్నందుకు, హర్షించలేక పోయారు. ...

(మిగతా ప్రక్క పేజీలో)

కమ్యూనిస్టులపై దాడి కార్మికవర్గంపై దాడియే

నిజాం ప్రభుత్వపు మొసలి కన్నీళ్లు ఎవరినీ మోసపుచ్చలేవు

నిర్మాణం, ఐక్యత, పోరాటం ఇవే ప్రభుత్వానికి జవాబు

కొన్నాళ్ళ క్రితం హైదరాబాద్ ప్రభుత్వము ఒక ప్రకటన చేసింది. కమ్యూనిస్టు నాయకులను అరెస్టుచేయుటలో తమ ఉద్దేశం కార్మికోద్యమాన్ని అణచుటగాదు, ప్రోత్సహించుటే అన్నది. అందుకు ట్రేడ్‌యూనియన్ రిజిస్ట్రేషన్ అక్టును ఉదహరించింది. కమ్యూనిస్టుల తప్ప, కార్మికుల మేలుకోరే ఇతర కార్యకర్తలకు ట్రేడ్‌యూనియన్ ఉద్యమంలో పనిచేయడానికి అవకాశం ఉన్నదని చెప్పింది.

హైదరాబాదులోని గత కార్మికోద్యమ చరిత్ర తెలుసుకుంటే ఇది పచ్చి అబద్ధం అని తేలిపోతుంది. తమ ఆర్థిక దుస్థితిని తొలగించుకోడానికి కార్మికులు ముందుకు వచ్చినపుడల్లా ప్రభుత్వం హింసాదౌర్జన్యాలతో వారిని అణచివేసింది.

కార్మికులపై దౌర్జన్య ప్రయోగం ఈనాటిది కాదు

నేడు కమ్యూనిస్టులనే వంకతో ప్రభుత్వం కార్మికోద్యమాన్ని అణచివేస్తోంది. ...

... స్థాపించుకొన్నారు. కమ్యూనిస్టులువారికినాయకత్వంవహించారు. బొగ్గు, బట్టలు, సిమెంటు ప్రెస్, సిగరెట్, సోడా, ఐరన్ అండ్ స్టీల్, ఎలక్ట్రిసిటీ, ఐ. టి. ఎ. పి. డబ్ల్యు. డి., మున్సిపల్, డ్రైనేజి, టెలిఫోను, వాటర్ వర్క్సు మొదలుగా గల వివిధ పరిశ్రమలలోను సంస్థలలోను, కార్మికులను ఎర్రజెండాక్రింద సంఘటితపరిచారు.

అఖిల హైదరాబాదు ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకూడా స్థాపించబడింది. ...

కార్మికులకు ప్రాథమికమైన అత్యంతప్రధానమైనహక్కు. ఈహక్కును సాధించుకొనుటకు హైదరాబాదు శ్రామికవర్గం ఎన్నియో దౌర్జన్యాలను వహించవలసి వచ్చింది. ఎంతయో త్యాగం చేయవలసి వచ్చింది. ఈ హక్కు బ్రిటిషు ఇండియాలో ఎంతోకాలం నుండిపుంది. ఈహక్కును 1926 లోనే అక్కడ అంగీకరించారు. ఈ మాత్రపు హక్కునయినా కార్మికోద్యమం బలంవల్లనే ప్రభుత్వం దిగివచ్చి అంగీకరించింది. కాని ...

... విజృంభించుచున్న ప్రజా అసంతృప్తి వెనుక శతాబ్దాల దాస్యము, ఆర్థిక దుస్థితులూ వున్నవి.

చీలికలు కల్గించడం దౌర్జన్య ముపయోగించడం- ప్రభుత్వవిధానం

యుద్ధానంతర కాలమున అభివృద్ధి చెందుచున్న కార్మిక చైతన్యాన్ని అణచుటకు ...

కార్మికుల అధ్వాన్నస్థితిగతులు

గుర్రాలతో కార్మికులను త్రొక్కించారు

ధరలు పెరిగాయి

పఖ్రాం మొహియొద్దీన్

సమ్మె ఆయుధం

కమ్యూనిస్టులపై దాడి అంటే కార్మికవర్గంపై దాడియే

కార్మికుల పురోగమనం

నిరంకుశ ప్రభుత్వానిదే నేరం

కార్మికుల కోర్కెలు

ఆహారసమస్యా పరిష్కారం

ఆత్మరక్షణకు సిద్ధపడుతున్నారు

పోరాటాన్ని ప్రజలప్రజాసంస్థల బలపరచాలి

... చేస్తున్నారు. ఉపాధ్యాయులు సమ్మెకు సిద్ధ పడుతున్నారు. నేగేదాల్లో అసంతృప్తి హెచ్చుగావుంది. చివరకు నైజాం ప్రభుత్వం కాపాడే సైనికులు కూడా అధికారులతో సమ్మెచేశారు.

కొత్తగూడెంలో 16 వేల కార్మికులు తమ నాయకులు అరెస్టుగాకుండా పోలీసులనుండి విడిపించుకున్నారు. ...

ప్రభుత్వపు బూటక రాజ్యాంగ సంస్కరణ ఎన్నికలను కార్మికులు అధిక సంఖ్యలో బహిష్కరించారు.

కార్మికుల సంఘటిత శక్తిని నాశనం చేయుటకు పోలీసులు, మతదురహంకారులు, ... నాయకులు, ... కాని పేరొంది హిందూ-ముస్లిం శ్రామికులగు ఓడల అచంచలమైన ఐక్యత, సంఘటితశక్తి. ... కార్మికులు తమ ఐక్య, విప్లవశక్తులద్వారా ...

(మిగతా 8 వ పేజీలో)

కోడూరుఫిర్కా రైతులపై పోలీసు నిర్బంధాలు

ఆపుచేయడానికి జిల్లాకలెక్టరు నిరాకరణ

దివి తాలూకా కోడూరు ఫిర్కాలో ధాన్యం కొనేవారు లేక, మార్చి కిస్తీ చెల్లించటానికి రైతులు 15 రోజుల వ్యవధి కోరారు. అందుపై ప్రభుత్వాధికారులు రిజర్వు పోలీసును తెచ్చి నిర్బంధంగా కిస్తు వసూళ్ళు సాగించారు. పోలీసులు పాయుధులై రాత్రింబవళ్ళు గ్రామాలవెంట తిరుగుతూ పోదారు. అరెస్టులూ, లాఠీచార్జీలుచేసి ప్రజల్లో భీభత్సం కలిగించారు. ఇందువల్ల రైతులు ఏదివుంటే అది అయినకాడికి తెగనమ్మి కిస్తులు కట్టవలసివచ్చింది. స్థానికాధికారులు తమ దౌర్జన్యాలను సమర్థించుకోడానికి కమ్యూనిస్టులు కిస్తుల నిరాకరణోద్యమం సాగిస్తున్నారని ప్రచారం చేస్తున్నారు.

కోడూరు ఫిర్కాలో యీ సంవత్సరం అధిక వర్షాలతో పంటలు చాల తక్కువ పండినాయి. దానికితోడు ఉత్పత్తి కొనుగోలుదార్ల సంఘాలుతప్ప మరెవరూ ధాన్యం కొనకూడదని ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల కారణంగా, ధాన్యం కొనేవారు లేక రైతులు నానా యిబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితులను వివరిస్తూ ధాన్యం కొనుగోలు ప్రారంభమయ్యేవరకు కిస్తు వసూళ్లు అపుచేయించవలసినదిగా కోరుతూ దివి తాలూకా రైతు...

అందుకు కలెక్టరు అలా చేయడానికి వీలు లేదని సమాధానమిచ్చారు. కమ్యూనిస్టులు కిస్తులు కట్టవద్దని ప్రచారంచేస్తున్నట్లు తమకు క్రిందినుండి రిపోర్టులు వచ్చాయనీ, మీరు చెప్పింది నమ్మడానికి వీలులేదనీ ఈ అరెస్టులు, లాఠీచార్జీలు సాగవలసిందేననీ కలెక్టరుగారు అన్నారు. బహిరంగమైన విచారణ జరిపి నిజం తెలుసుకోమని కోరినా వినిపించుకోలేదు. మీరు చెప్పదలచుకున్నది ఈ నిర్బంధాలు దగ్గరవుండిసాగిస్తున్న "డిప్యూటీ కలెక్టరుకే చెప్పుకోండి. ఇక్కడికి రావల్సిన అవసరం లేదు" అన్నారు.

కాంగ్రెసు మంత్రుల కాలంలో స్థానికాధికారులు ప్రజలపై దౌర్జన్యంసాగించి దాన్ని సమర్థించుకో గలుగుతున్నారు. ప్రజారక్షణ చట్టం ఉద్యోగుల నిరంకుశత్వానికి మరింత బలమిచ్చింది. పరిస్థితులను గుర్తించి కాంగ్రెసు మంత్రులు ఈ పోలీసు దౌర్జన్యాలను అపుచేయించి, స్థానికాధికారులను అదుపులో ఉంచాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు.

దొంగవ్యాపారం చేసినందుకు అన్నామలై రాజా, కుమారరాజాలకు శిక్ష

లోటస్ మిల్లు కేసులో తీర్పు

కోయంబత్తూరు, ఏప్రిల్ 3

మార్చి 31 న లోటస్ మిల్లులో దొంగ వ్యాపారం చేసినందుకై డైరెక్టర్లపై, తదితరులపై జరిమానాలు విధించబడినాయి.

నేరం జరిగినది 1946 మే 12 న.

కేసుపెట్టినది 1946 డిసెంబరు 2 న.

శిక్షించినది 1947 మార్చి 31 న.

1946 యారన్ అండ్ క్లాత్ కంట్రోలు ఆర్డరును ధిక్కరించిన నేరంమోపి ముద్దాయిలకు దిగువశిక్షలు వేశారు

(1) రాజా సర్ అన్నామలై చెట్టియార్ మొత్తం 15 వేల రూపాయలు; (2) కుమారరాజా సర్ ఎమ్. ఏ. ముత్తయ్య చెట్టియార్ (మద్రాసు శాసన సభా సభ్యుడు. కాంగ్రెసుతరపున రాజ్యాంగ పరిషత్ సభ్యుడు), ఆర్. రామనాథన్ చెట్టియార్లకు చెరియొక 15 వేలు; ఎమ్. ఏ. చిదంబరచెట్టియార్ (అన్నామలైచెట్టి కుమారుడు, ముత్తయ్యచెట్టియార్ సోదరుడు, లోటస్ మిల్లుల భాగస్వామి)కు 60 వేల రూపాయలు, నాచియప్పచెట్టియార్, కలనియప్ప చెట్టియార్, కరుప్పయ్య చెట్టియార్లకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు; విగ్గిన్సు (డైరెక్టరు, ఆఫీసు మానేజరు)కు 15 వేల రూపాయలు; వల్లియప్ప చెట్టియార్‌కు మూడునెలల శిక్ష, 6 వేల రూపాయల జరిమానా విధించబడింది.

ప్రజలకు బట్ట, పారిశ్రామికులకు నూలు లేకుండాచేసి, దొంగవ్యాపారంలో లక్షలు గడించిన యీ యాజమాన్యపులు తమ లక్షల లాభాలలో ఈకొద్దివేల జరిమానాలు చెల్లించివేస్తారు. దొంగవ్యాపారుల్ని ఉరి తీస్తామన్న కాంగ్రెస్‌నాయకుల గంభీరోపన్యాసాలు ఇంత మాత్రంగానైనా అమలు జరుగుతున్నందుకు మనం సంతోషించాలి.

కేసు చరిత్ర

1946, మేనెల 12 వ తేదీన రాత్రివేళ లారీలలోనికి నూలు ఎక్కించి, దొంగవ్యాపారానికై లోటస్ మిల్లునుండి పట్టుకొని పోతుండగా ఎర్రజెండా యూనియన్ కార్మికులు యీ ద్రోహులను పోలీసులకు పట్టియిచ్చారు. కాని, కేసుమాత్రం ఎంతకూ బయటపడలేదు. పైగా అటువంటి పనిచేసినందుకు ఎర్రజెండా కార్మికులపై యజమానులు దాడి ప్రారంభించారు. ఎందరినో వుద్యోగాలనుండి వేరువేరు కారణాలుచూపి తొలగించడంప్రారంభించారు. ఈ మాదిరి కేసులన్నీ మద్రాసు ప్రభుత్వ దృష్టిలోకితెస్తూ ప్రజాందోళన ప్రారంభమయింది. సెప్టెంబరు 3 వ తేదీన తమిళనాడు కమ్యూనిస్టుకమిటీ మంత్రివర్గానికి ఒక మెమోరాండంకూడా యిచ్చారు.

కడుపునిండా తిండి, వుద్యోగంలో రక్షణ కోరుతూన్న కూలీలపై దాడి జరపడంలో వున్న దురుద్దేశాన్ని, లక్షలకధిపతులైన మిల్లుయజమానుల ప్రజాద్రోహకార్యాల విచారణలో ప్రకా... మంత్రివర్గం ప్రదర్శించలేకపోయింది. పైగా ప్రకాశంగారు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ దొంగకేసుల విషయం కమ్యూనిస్టులు బయటపెట్టి అల్లరి చేస్తూండడంచేత, యజమానులు జాగ్రత్తపడి తమకు అందకుండా పోతున్నారని కమ్యూనిస్టులపైననే నేరం మోపారు.

కాని, మే 12 వ తేదీన పట్టుబడిన నూలు కట్టలు లోటస్ మిల్లులో తయారయినవేనా, కాదా అనే విషయాన్ని, ఆ విషయంలో సమర్థులైన ప్రభుత్వోద్యోగి ముందు పరీక్షకు పెట్టడమూ, అయన అవునూ, కాదు అనకుండా గోడమీద పిల్లివాటంగా రిపోర్టు ఇవ్వడమూ జరిగింది. అటువంటి సందర్భంలో ప్రభుత్వం రాష్ట్రం వెలుపలి విషయజ్ఞులతో సంప్రదించడంద్వారా అప్పుడు ఆ విషయాన్ని వల్లగా తారవిడచింది.

కాని, అప్పుడు కూడా దొంగవ్యాపారుల శిక్షించేటందుకై లోటస్ మిల్లువారిపై వెంటనే గడిచినా కేసులు పెట్టబడలేదు. ప్రజాందోళన పెరిగింది. ఆంధ్రదేశంలో కూడా 'ప్రజాశక్తి' ప్రజాందోళనను ప్రతిబింబించింది. కరపత్రాలు వేశారు. (నవంబరు 4 న). చిట్ట చివరకు డిసెంబరు 2 వ తేదీన 9 గురు ముద్దాయిలను చేర్చి కేసు పెట్టబడింది. ప్రజాందోళన ఫలించింది. దొంగవ్యాపారులకు యీ కొద్దిశిక్షలయినా పడ్డాయి.

మే మొదటివారంలో ఆకలియాత్రలు

(6 వ పేజీ తరువాయి)

3. చేనేత సహకారసంఘాలకు దోహదమివ్వాలి.

3. ఆహారకమిటీలు పునర్నిర్మించాలి

2. బట్టల సమస్య పరిష్కారం

ఐక్యపోరాటమే మార్గం

(7 వ పేజీ తరువాయి)

ఐక్యపోరాటమే మొదటి వారంలో ఆకలి యాత్రలు

ఐక్యంగా పోరాడుటే ఏకైకమార్గం

కార్మిక సోదరులారా!

హిందూధర్మశాస్త్రసవరణకు రావుకమిటీ సూచనలు

ఏకపత్నీవ్రతం అవసరం; తండ్రిఆస్తిలో కూతుళ్లకుభాగం; వివాహంలో సంస్కరణ; విడాకుల హక్కు

ఈ రిపోర్టును వెంటనే చట్టం చేయాలి

హిందూ ధర్మశాస్త్రాన్ని సవరించుటకు, క్రోడీకరించుటకు బి.ఎన్.రావు కమిటీ రెండు సంవత్సరాల క్రితం ఏర్పడింది. ఇంతకాలానికి వారి రిపోర్టు బయటపడింది. ఇప్పటికైనా తమ రిపోర్టును పూర్తిచేసి ప్రభుత్వానికి అందజేసినందుకు హిందూ ప్రజలందరూ వారిని అభినందించాలి. ఇలాంటి సంస్కరణ విషయాలలో అయిష్టంతో తప్పటడుగులు వేస్తూ కాలయాపన చేయడం ప్రభుత్వానికి అలవాటు. అందుచేతనే దీని కింతకాలం పట్టింది.

బి. ఎన్. రావు కమిటీ

పుర్పూరీలాంటి ధర్మ శాస్త్రవేత్తలు, టి. ఆర్. వెంకట్రామ శాస్త్రి లాంటి న్యాయవాదులు, రాజగోపాలన్ లాంటి ప్రభుత్వోద్యోగులు వున్న కమిటీ యిది. విప్లవం తెచ్చిపెట్టే కమిటీ ఏమీకాదు. అయినప్పటికీ అలాంటివారుకూడా నేటి ప్రపంచ పరిస్థితులకు మన పురాతన హిందూ ధర్మశాస్త్రం ఎంత దూరమయిపోయిందో తెలుసుకోగలిగారు. అందుమీదటనే ఈ మార్పులను సూచిస్తూ రిపోర్టు యిచ్చారు.

రిపోర్టు సారాంశం

కేంద్ర ప్రభుత్వంయొక్క అధికారా...

...లుగా వున్నాయి. ఒకటి బెంగాల్ మొదలగు వుత్తరదేశాలలో వ్యవహరింపబడుతున్న "దాయభాగ"; రెండవది దక్షిణదేశంలో ఆచరణలోవున్న "మితాక్షర". దాయభాగ ప్రకారం, తండ్రి జీవించి వున్నంతకాలం కుటుంబ... మీద అతనికే పూర్తిగా సర్వహక్కులూ వుంటాయి. ఆస్తినంతటిని అతని ఇష్టమైనవిధంగాపరాధీనంచేయవచ్చు. మితాక్షర ప్రకారం కొడుకునకు పు...తోనే కుటుంబఆస్తిలో తండ్రితో సమాన హక్కు ఏర్పడుతుంది. కొడుకుల... తండ్రి కొన్ని నియమిత కుటుంబ... రాలకే ఆస్తిని పరాధీనం చేయవచ్చు... తనకిష్టంవచ్చినట్లు చేయటానికి ... లేదు. కొడుకు పంచిపెట్టమన్న... అతనిభాగం అతనికి ఇవ్వాకతప్ప...

ఆస్తి సంక్రమణలో స్త్రీల హక్కులు

తండ్రి ఆస్తిలో కూతురికి సగభాగం

వివాహం, విడాకులు

యుగంలో ధర్మమైన వివాహాలన్నారు.

ఏక పత్నీ నియమం

విడాకులు

తాన్ని భగ్నపరచుకొనమనడం అమెకు అన్యాయం చేయుటమేకదా. భర్త ఎలాగైనా పిచ్చివాడైపోయాడు. 5 ఏండ్ల పరిమితి పెట్టడంవల్ల భార్యనుకూడా పిచ్చిదానిగా మార్చడమే అవుతుంది.

అలాగే భార్యను వదలి వెళ్ళిపోయిన భర్త మళ్ళా వస్తాడేమోననీ, అతని రాకకు 5 ఏండ్లు ఎదురు చూస్తుండమనీ విధించడంకూడా అన్యాయమే. వదలి పెట్టడమే వాస్తవమైతే, మళ్ళా రావడం జరిగితే, శీఘ్రంగా జరగాలి.

వర్ణవిభేదాలు మొదలైన నిషేధం

ఆస్తిసంక్రమణ అవిభక్త కుటుంబం

(మిగతా 10 వ పేజీలో)

దేశస్వాతంత్ర్య అభ్యుదయాలకై

తమ రక్తాన్ని ధారవోసిన వీట్‌నామ్ మహిళల ఉజ్వల వీరగాధ

[భారత దేశంలో వీట్ - నామ్ రిపబ్లిక్ ప్రతినిధిగావున్న మా-తే-చా తమ స్వతంత్ర పోరాటంలో వీట్-నామ్ మహిళల వీరోచిత పాత్రను వివరిస్తూ వ్రాసిన వ్యాసం.]

వీట్ - నామ్‌లో యీనాడు సాగుతున్న స్వతంత్రపోరాటంలో స్త్రీలు తమ పాత్ర నెరవేరుస్తున్నారు. అనేక కష్టనష్టాలనుభవించడమేగాక, పురుషులతో పాటు ఆయుధాలను ధరించి ఫ్రెంచి సామ్రాజ్యవాద దురాక్రమణకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో అనుభవిస్తున్నారు.

మా మహిళలకు ఇదేమీ కొత్తకాదు. మా జాతీయోద్యమం మొదటి రోజులనుండీ వంటయిళ్ళను వదలి, స్వతంత్ర పోరాటాల్లో పాల్గొంటూనే వస్తున్నారు. పురుషులతోపాటు సమాన పాత్ర వహిస్తున్నారు.

మొదటి రోజుల్లో

ఫ్రెంచి సామ్రాజ్యవాదుల దురాక్రమణకు ముందు చైనా సామ్రాజ్యవాదుల నిరంకుశ పాలనక్రింద వీట్ - నామ్ ప్రజలు నలిగిపోయేవారు.

ఆనాటి స్వతంత్ర పోరాటాల్లో ట్రుంగ్-ట్రాక్, ట్రుంగ్-ని అను ఇద్దరు సోదరీమణులు ఒక గెరిల్లా దళాన్ని నిర్మించారు. చైనాగవర్నరు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. వీరి నాయకత్వాన ఒక్క నెలలో 60 పట్టణాలు విముక్తిపొందాయి. కాని చివరకు అపజయం పొందినపుడు అవమానాన్ని భరించలేక ఒకనదిలోపడి ప్రాణాలను కోల్పోయారు.

ఈ వీరవనితల గౌరవార్థం ఆనది ఒడ్డున కట్టిన అతిసుందరమైన దేవాలయాన్నొకదానిని యీమధ్యనే ఫ్రెంచి సైన్యాలు నాశనంచేశాయి.

ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ఆక్రమణలోవున్న గత 80 సంవత్సరాల్లో లక్షలాది ట్రుంగ్-ట్రాక్‌లు, ట్రుంగ్-నీలు పుట్టుకొచ్చారు. స్వతంత్ర పోరాటాల్లో మా మహిళల దేశభక్తికి, త్యాగదీక్షకు నిదర్శనాలైన ఉదాహరణలు కొన్ని తెలుసుకొంటే మీకే తెలియగలదు.

1940 లో ఫ్రెంచి సామ్రాజ్యవాదులు యూరప్‌లో జర్మన్ ఫాసిస్టులకు లొంగిపోయినపుడు ఇండో-చైనాను జపాన్ ముష్కరులు పట్టుకొన్నారు. అపుడు ఫ్రెంచిఫాసిస్టులకు, జపాన్ ముష్కరులకు వ్యతిరేకంగా వీట్-నామ్ ప్రజలు నేషనల్ డెమాక్రటిక్‌ఫ్రంట్ (ఇపుడున్న వీట్-మిన్‌కు ముందున్నసంస్థ) నాయకత్వాన పోరాడారు.

25 సంవత్సరాల వీరవనిత ఛి_నామ్

25 సంవత్సరాల వీరవనిత ఛి-నామ్ నాయకత్వాన కొచిన్ - చైనాలో తిరుగుబాటు వచ్చింది. జపాన్, ఫ్రెంచి సైన్యాలు అతి దారుణమైన నిర్బంధ విధానంతో ఈ తిరుగుబాటును రక్తంలో ముంచెత్తాయి. ఛి - నామ్ కూడా చంపబడింది. కాని వృధాగా చావలేదు. వేలకొద్దీ ఛి - నామ్‌లు ముందుకువచ్చి ఆమెననుసరించారు. ఫ్రెంచి దురాక్రమణకు వ్యతిరేకంగా మా స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన వీరులలో మా నారీమణులు కూడా గౌరవస్థానమలంకరించారు.

1941 లో నేషనల్ డెమాక్రటిక్ ఫ్రంట్ పేరు వీట్ - మిన్‌గా మార్చబడింది. అప్పటినుండి నాల్గు సంవత్సరాలు అనూహ్య పోరాటాలు, సాయుధ తిరుగుబాట్లు జరిగి, 1945 ఆగస్టులో వీట్ - నామ్ ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించారు. ఈ గడ్డు సంవత్సరాల్లో స్త్రీ గెరిల్లాలు పురుషులతోబాటు తమ వీరోచిత పాత్ర నెరవేర్చారు.

1945 ఆగస్టులో జపాన్ లొంగిపోయింది. కాని బ్రిటిష్ ఇండియా సైనికుల బాయ్‌నెట్లచాటున ఫ్రెంచిసామ్రాజ్యవాదులు మళ్ళీ ప్రత్యక్షమయారు. దీనితో వీట్ - నామీయుల స్వతంత్ర పోరాటంలో చివరిదశ ఆరంభమయింది.

మా రక్తమాంసాలతో నిర్మించిన ప్రజాప్రభుత్వాన్ని కాపాడుకోడానికి అంతా నడుంకట్టారు. మహిళాసంఘ నాయకత్వాన స్త్రీలంతా (పిల్లలు మొదలు ముసలివారువరకు) కూడ గెరిల్లాదళాలుగా తయారయ్యారు. ఈ దళాలే కొచిన్‌చైనాలో స్వతంత్రాగ్ని రగిల్చాయి.

బజారుల్లోని వృద్ధ నారీమణులుకూడ చేతిబాంబులు ధరించారు. గూర్ఖా, బ్రిటిష్ ఫ్రెంచి, జపాను దళాల పశుత్వానికి వ్యతిరేకంగా తమ మానాలను కాపాడుకోడానికి యువతీమణులంతా చేతిబాంబులు తయారుచేసుకొన్నారు.

వీట్-నామ్ గెరిల్లాలచే జపాన్ కాన్సెంట్రేషన్ క్యాంపులనుండి విముక్తి పొందిన 20 మంది ఫ్రెంచివారు హానాయ్‌లోని తమ మిత్రులకు 1946 జూలైలో యీక్రింది విషయాలు వ్రాశారు:

"యువతీయువకులంతా తమ స్వతంత్రముకొరకు వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించడానికి సిద్ధంగావున్నారు. అసంఖ్యాకులైన యువతులు సైన్యంలో చేరారు. తమ ధైర్యసాహసాలను ప్రదర్శించారు. 1945 మార్చి 10 వ హానాయ్‌లో జపాను ముష్కరులకు వ్యతిరేకంగా ఐక్యంకమ్మని ప్రజలను హెచ్చరిస్తూ ఒక కరపత్రాన్ని ప్రకటించింది యువతిమణే. జపాన్ సైనికులు పోయే ఒక బ్రిడ్జిదగ్గర చేపలు పడుతున్నట్లు నటించి వాళ్ళురాగానే తన టామీగన్‌తో 5 గురుకు పైగా ముష్కరులను హతమార్చిందికూడ ఒక వీరవనితయే.

"ఈ వీరాంగనలంతా తమ గృహసౌఖ్యాలన్నీ వదిలివేసి యెన్నో అగ్నిపరీక్షలకు నిలబడ్డారు. చావుంకు సైతం వెనుతీయలేదు. పురుషులు యీ వీరవనితల ధైర్యసాహసాలకు ఎంతో గర్వపడుతూ గౌరవిస్తున్నారు."

1946 జూన్‌లో ఫ్రెంచి ప్రభుత్వం కొచిన్ - చైనాలో కీలుబొమ్మ ప్రభుత్వాన్ని స్థాపించినపుడు దానితో సహకరించిన ఒక దేశద్రోహిని హతమార్చి వీరస్వర్గ మలంకరించిందికూడ ఒక వీరనారీమణియే. ఈనాడు వీట్ - నామ్ అంతటా బ్రహ్మాండంగా సాగుతున్న వీరోచిత పోరాటాల్లోకూడ స్త్రీలు కొరియర్లు (వార్తాహరులు) గా పనిచేస్తున్నారు. అతి ప్రమాదకరమైన శత్రుశ్రేణులను దాటుతూ మృత్యుముఖంగుండా కులీలవలె వందల మైళ్ళు ప్రయాణంచేసి రహస్యోద్యమ నాయకుల సందేశాలను ప్రజలకు అందజేస్తున్నదికూడా యీ వీరాంగనలే.

చేతిలో కత్తి

టోన్-కిన్‌లో స్త్రీ సైనికదళాలు అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శిస్తున్నాయి. హానోయ్‌లోని వార్తాపత్రికల్లో యీ క్రింది వార్త ప్రచారమైంది.

"ఈనాటి యుద్ధరంగాలైన బయళ్ళగుండా ప్రయాణంచేస్తున్నపుడు అన్నాం యువకుల మొండాలు (తలలేనిశరీరాలు) కన్పించాయి.........వారిలో ఒక యువతి శవం కత్తి యింకా గట్టిగా పుచ్చుకొని పడివుంది. అనేకమంది జాతీయవాదుల నుద్రేకపర్చిన కత్తి అది."

(రూటర్ 1947 జనవరి 18)

వీట్-నామ్ వీరాంగనలు మాతృభూమి రక్షణకు మాత్రమేగాకుండా పురుషులతోపాటు దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలోకూడ పాల్గొంటున్నారు. వీట్ నామ్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే స్త్రీలకు పురుషులతో పాటు సమానహక్కులిస్తూ ప్రకటించింది.

అప్పటినుండి స్త్రీలు స్థానికపరిపాలనా శాఖల్లో ఇంకా చొరవతో పనిచేస్తున్నారు. 1946 జనవరిలో జరిగిన మొదటిఎన్నికల్లో ఓటుచేసినవారిలో స్త్రీలుకూడ పురుషులతో సమానంగా వున్నారు. ప్రజా ప్రభుత్వం నిరక్షరాశ్యత నిర్మూలించడానికి పూనుకొన్నపుడు 400 మంది యువతీయువకులు ఉపాధ్యాయులై పనిచేశారు. ఒక్క సంవత్సరంలో దేశమంతటా 60 వేల రాత్రిపాఠశాలలు నడిపారు. వాటికి 5 లక్షల ప్రజలు హాజరయ్యారు వారిలో స్త్రీలే ఎక్కువ.

సమానత్వం సాధించారు

వీట్-నామ్ మహిళలకు ఉద్యోగాల్లో పురుషులతోపాటు సమాన హక్కు వచ్చింది. అనేకరకాల సంస్కరణలు ప్రవేశపెడుతున్నారు. ఈనాటి స్వతంత్ర పోరాటాల్లోనే తమ స్వేచ్ఛాభ్యుదయాలు సౌఖ్యము ఆధారపడివున్నాయని వీట్-నామ్ మహిళలు గుర్తించారు. అందువల్లనే యీస్వతంత్ర పోరాటాల్లో తమ భర్తల, పిల్లల రక్తార్పణేగాక తమ రక్తాన్నికూడా ధారపోస్తున్నారు. ఈ పోరాటాల్లో తాము ఒంటరిగా లేమని తెలుసుకున్నారు. ప్రపంచంలో తమ సోదరీమణులు తమకు సాయం చేస్తారని ఆశిస్తున్నారు. ప్రత్యేకంగా ఆశియా ప్రజలు తమకు అండగానిలబడి యీ రక్తప్రవాహాన్నాపి స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామికాన్ని కాపాడుతారని ఆశిస్తున్నారు.

(పీపుల్స్ ఏజ్ నుండి)

విషవృక్షం

వెంకటరెడ్డి

*

ఘోరమగు పెనుగాలి కూలన్నా
హోరుమని వీచింది రైతన్నా

యింగ్లండు నుంచొచ్చి
విషబీజమును దెచ్చి
తెల్లోడు నాటాడు
మెల్లగా పెంచాడు

పూవులే పూచింది చూడావా
విషపుకాయలే కాచింది కానేవా ॥ఘో॥

విషపూరితంబైన
కలుషితంబగుగాలి
అగ్నిజ్వాలలతోడ
హాలాహలంబువలె

నలుదిశలవీచింది దేశాన
కలుగప్పివేసింది విముషాన ॥ఘో॥

బెంగాలు బీహారు
విషపుచిచ్చులు రగిలి
పంజాబుదేశాన
పాకిపోతున్నాయి

హాలాహలముమ్రింగు వాడేడీ
అడ్డుకొనిరక్షించు ప్రభువేడీ ॥ఘో॥

కారుమేఘాలలో
కటికచీకటిమధ్య
కనుపించుచుండెరా
కాంతిపుంజంబొకటి

కష్టజీవుల యైక్యతొకటేరా
కాచికాపాడాలి విజమేరా ॥ఘో॥

మననాయకులు చూడ
మోసపోయారురా
తియ్యమామిడిగాదు
కొయ్యరా మొదలంట

విషవృక్షమనిప్రజకు చాటాలి
దశదిశలుమార్మోగ లేవాలి ॥ఘో॥

కులము మతములు మనకు
కూటికా? గంజికా?
మతకలహములలోన
సతమతలు అవబోకు

కూలోళ్ళకులము మన దొకటేరా
పేదోళ్ళమతము మన దొకటేరా ॥ఘో॥

ఈ మార్పులు వ్యవసాయ ఆస్తులకు వర్తింపజేయాలి

(9 వ పేజీ తరువాయి)

ఏలాగు నిర్మూలించారో అలాగు నిర్మూలించాలి బాల్యవివాహాలను ఈ కమిటీ ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం శోచనీయం.

ద్వారకనాధ మిత్తర్ అభివృద్ధినిరోధక పంధా

ఇతర కమిటీ సభ్యులందరూ ఒకదారి తొక్కితే ఈ ప్రముఖుడు ప్రత్యేకంగా ఒక పెడదారి తొక్కాడు. ఇతడు హిందు ధర్మశాస్త్రాన్ని క్రోడీకరించడమే అనవసరం అన్నాడు. మన ధర్మశాస్త్ర సూత్రాలు వేదాలలోను, స్మృతులలోను, శిష్టాచారాలలోను వ్యాఖ్యానకర్తల గ్రంధాలలోనూ (ఇవన్నీ పురాతన సంస్కృతగ్రంధాలు), హైకోర్టు, ప్రీవీ కౌన్సిలు తీర్పులలోను ఇమిడివున్నాయి. వీటన్నిటినీ సమగ్రంగా పరశీలిస్తేనేగాని ఏ సమస్యమీదనైనా ఇదమిద్ధం అని తేలదు. అందువల్లనే వ్యాఖ్యాలకు, న్యాయవాదులకు తర్కవాదనలకు ఇంత దోహద మేర్పడుతున్నవి. ఇంతేకాక అప్పుడప్పుడు ఇక్కడొకముక్క అక్కడొకముక్క మార్పుచెందినవి. శాసనాలమూలంగా ఇంత గందరగోళంగావున్న మన హిందూ'లా' నుక్రోడీకరించడమే అనవసరం అనే వాదన చాలా అర్ధరహితంగా వున్నది. వారి అభిప్రాయంలో మన కాంగ్రెసు ప్రభుత్వంకూడా పరాయి సామ్రాజ్య ప్రభుత్వాల పాలసీనే అవలంబించి మన సమాజాన్ని పురాతన సంకెళ్ళలో వదేసి వుంచాలనేగానిమరేమీలేదు.

ధర్మశాస్త్రం మార్పుచెందాలని ప్రజలు అడగటంలేదా?

అయనగారి మార్పు ఏమాత్రం అవసరం అని చెప్పడానికి ఇంకొక వింత కారణం చూపెట్టారు, ఇప్పుడు హిందూ ధర్మశాస్త్రాన్ని మార్పుచేయమని ఎవరూ అడగటంలేదట! ఇది సత్యదూరమని వేరే చెప్పనక్కరలేదు

ఇతరకమిటీ సభ్యులందరూ, ప్రపంచ పరిస్థితులలో వస్తున్న మార్పులకు అనుగుణ్యంగామనంగూడా మార్పుచెందడం అవసరమని ఈ వాదనను ఖండించారు.

కాని దేశంలో జరిగేసంఘటనలు, ఆందోళన, సమాజంలోవున్న కుళ్ళు ఈయనగారికికనిపించటం, వినిపించటం లేదేమో? వెనక షేక్స్పియర్ అనే ఆంగ్లేయ నాటకకర్త ఒక నాటకంలో "కండ్లుండి చూడనివాడే నిజమైన గుడ్డివాడు, చెవులుండి వినకున్నవాడే నిజమైన చెవిటివాడు"అని వ్రాశారు. అలాగున్నది ద్వారకనాధ మిత్రగారి స్థితి. వేలకువేలు స్త్రీలు పురుషులు సంస్కరణలు కోరుతూ సంతకాలుపెట్టి పంపిన కాగితాలను చూడకుండా కమిటీలో ఏం చేశాడో ఈ మహానుభావుడు? అంత ర్జాతీయంగా ప్రఖ్యాతిచెందిన అఖిలభారత మహిళామండలికి నాయకత్వం వహిస్తున్న శ్రీమతులుసరోజినీదేవి, విజయలక్ష్మీపండిట్ మొదలగువారు హిందూ స్త్రీలకు ప్రాతినిధ్యం వహించటంలేదనేనా ఈయన వాదన? ఇలాంటి కరుడు కట్టిన అభివృద్ధినిరోధక పూర్వాచారపరాయణుల అండవల్లనే సామ్రాజ్యవాద నిరంకుశత్వం మన ప్రజలను వందలాది సంవత్సరాలుగా బానిసత్వంలో వుంచగలిగింది.

తుదిమాట

కేంద్రప్రభుత్వం, వెంటనే ఈరిపోర్టును అనుసరించి వంతవరకైనా "హిందూ ధర్మశాస్త్రాన్ని మార్పుచేసి క్రోడీకరించాలని ప్రజలందరూ తీవ్రంగా ఆందోళన సాగిస్తేనే ఇంతమాత్రం మార్పయినా చట్టరూపంగా రావచ్చు. లేకపోతే ఈరిపోర్టుగూడా సంవత్సరాల పర్యంతం మురిగిపోవడం సంభవిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత

రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ రిపోర్టుతో తమకేమీ సంబంధంలేదని కూచోకుండా దానిలో సూచించిన మార్పులు వ్యావసాయిక ఆస్తులకుకూడా వర్తించేలాగా చట్టాలు వెంటనే తీసుకురావాలి. లేకపోతే ఈ హక్కులకుకూడా మన రాష్ట్రంలో దేశముఖ్ చట్టానికి పట్టినగతే పడుతుంది. ఈ విషయానికిగూడా రాష్ట్రప్రభుత్వాలు నదలిరావడానికి ఎంతో ఆందోళన అవసరం.

జర్మనీ పునర్నిర్మాణం

అమెరికా సూచన ప్రమాదకరము

జాన్‌స్టీల్ ప్రశ్నలకు మాలొటావ్ జవాబులు

లండన్, ఏప్రిల్ 4

అమెరికారేడియో వ్యాఖ్యాతజాన్‌స్టీల్ సోవియట్ విదేశాంగమంత్రిమాలొటోవ్‌కు కొన్ని ప్రశ్నలడిగాడు. ఈ ప్రశ్నలనూ, వాటికి మాలొటోవ్ ఇచ్చిన జవాబులనూ మాస్కో రేడియో ఈవేళ ప్రకటించింది.

ప్రశ్న: జర్మనీని స్వతంత్రరాష్ట్రాల ఫెడరేషన్‌గా నిర్మించాలని అమెరికా సూచిస్తున్నది. దీనివల్ల జర్మనీ ముక్కలుముక్కలుగా విడిపోయే ప్రమాదం ఉందంటారా?

జవాబు: అటువంటి ప్రమాదంఉంది.

ప్రశ్న: అలాంటి విర్ణయమే జరిగితే ఫలితాలెలా ఉంటాయని మీఅభిప్రాయం?

జవాబు:— దీనివల్ల పర్యవసానాలు కలుగవు. మిలిటరీ దురాక్రమణవాదులూ, మిత్రరాజ్యాలపై పగ సాధించాలనేవారూ తగిన సమయంకోసం కాచుకొని వున్నారు. కేంద్రంలో బలమైన ప్రజాప్రభుత్వం ఏర్పడి, దేశమంతటా నాజీ నిర్మూలనమూ, ప్రజాతంత్ర పునర్నిర్మాణమూ సమానస్థాయిలో జరుగకపోతే, స్థానికంగా పెత్తనం ఈ దుష్టశక్తుల చేతుల్లోకిపోయే అవకాశాలేర్పడుతాయి. వారు క్రమక్రమంగా చెలరేగి, యావత్తు జర్మనీని తమ అధికారం క్రిందికి తెచ్చుకోడానికి ప్రయత్నిస్తారు. వెనుక బిస్మార్కు, జర్మన్ రాష్ట్రాలను ఈ విధంగానే ఐక్యంచేశాడు. (19 వ శతాబ్దంలో, జర్మనీ దురాక్రమణ తత్వాన్నికి తొలినాయకుడు వలికిన ప్రధాని బిస్మార్కు.)

ప్రశ్న: జర్మనీ ఒక ఫెడరేషన్‌గా వుండాలంటూంది అమెరికా. కాదు-జర్మనీ ఏకరాజ్యంగా వుండాలంటూంది సోవియటు. ఈ రెండు దృక్పథాలకు సామరస్యం కుదరడం సాధ్యమనుకుంటారా?

జవాబు: ఈ సమస్యను జర్మన్ ప్రజాభిప్రాయానికి (ప్లెబిసైట్‌కు) విడిచిపెట్టడానికి అంగీకారం కుదరగలిగితే, మా రెండు దృక్పథాల మధ్య సామరస్యానికి అవకాశాలు లేకపోలేదు.

నష్టపరిహారం

ప్రశ్న: జర్మనీనుండి సోవియటు వేయికోట్ల డాలర్లు నష్టపరిహారం కోరుతూంది. జర్మన్ దాడివల్ల కలిగిన నష్టాన్ని యిది పూడ్చుతుందా?

జవాబు: ఆ నష్టాన్నంతటినీ ఇది పూడ్చలేదు. కాని, సోవియటు ప్రజలకు కొంత పరిహారాన్నివ్వగలదు.

ప్రశ్న: నష్టపరిహారం విషయం పట్టి ఆర్థిక సమస్యేనా? లేక, నైతిక సమస్యకూడానా?

జవాబు: రెండువిధాలా, నష్టపరిహారం విషయం చాల ప్రధానమైనది.

ప్రశ్న: బ్రిటన్, అమెరికా, రష్యాల్లో ఇంతవరకు ఎవరు, అందరికన్నా ఎక్కువ పరిహారాన్ని పొందారు?

జవాబు: తక్కిన దేశాలకన్నా రష్యా చాల తక్కువ నష్టపరిహారాన్ని ఇంతవరకు పొందింది. (బ్రిటన్, అమెరికాలు ఇదివరకే కోట్ల డాలర్ల విలువగల ఆస్తిని జర్మనీనుండి రాబట్టుకున్నాయని 'ప్రవ్డా' ఇటీవలబయటపెట్టింది.)

ప్రశ్న: ప్రస్తుత ఉత్పత్తిలోనుంచి కూడా కొంతభాగం నష్టపరిహారంగకింద చెల్లించాలంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని, జర్మనీలో ఉత్పత్తిని పెంచడానికి అవకాశం ఉందా?

జవాబు: శాంతియుత పునర్నిర్మాణానికి పనికివచ్చే ముడి లోహమూ, బొగ్గూ మొదలైనవాటి ఉత్పత్తిని పెంచాలి. అదనపు ఉత్పత్తిని, జర్మనీవల్ల నష్టపడిన దేశాలకు నష్టపరిహారం క్రింద పంచిపెట్టాలి.

గ్రీసు బాగుపడాలంటే ఇతరుల జోక్యం మానుకోవాలి

ప్రశ్న: గ్రీసులో ప్రజాతంత్రాన్ని తిరిగి నెలకొల్పడానికి ఉత్తమ మార్గమేది?

జవాబు: అందుకు ఉత్తమమార్గం, గ్రీసు అంతరంగిక విషయాల్లో విదేశాలు జోక్యం మానుకోవడమే.

ప్రశ్న: అమెరికా విధానం గ్రీసుకు శాంతి, అభివృద్ధులను చేకూర్చుతుందనుకుంటారా?

జవాబు: ఆ విషయంలో, చాలమందికి లేనట్లే, నాకూ నమ్మకంలేదు.

ప్రశ్న: ప్రస్తుత మాస్కో సమావేశంవల్ల ప్రయోజనం కలుగుతుందనుకుంటారా? దానివల్ల ఐచ్ఛికమైన నిర్ణయాలు తేలగలవా?

జవాబు: ఈ సమావేశంవల్ల మిత్రరాజ్య ఆశయాలకు సాధ్యమైనంత ఎక్కువ ప్రయోజనం కలగడం మంచిది. కాని, అది ఒక్క సోవియటుమీదనే ఆధారపడిలేదు. ఏది ఎలాగున్నా, ఈ సమావేశంవల్ల సత్ఫలితాలు కలిగేలా చేయడానికి సోవియటు తన శక్తినంతటినీ వినియోగిస్తుంది.



తెనాలితాలూకాలో ధాన్యం దొంగమార్కెటుకు పోతోంది

అవసరమైతే దౌర్జన్యంగా దాటించడానికి దొంగబల్లలకు కాపలాదార్ల బందోబస్తు

తెనాలి, ఏప్రిల్ 4

తెనాలి తాలూకా రైతుసంఘ అధ్యక్షులు వానిరెడ్డి నారాయణరావుగారీ క్రింది ప్రకటన చేస్తున్నారు:

కొత్తపంటవచ్చి సుమారు 3 నెలలు అయినప్పటికి రైతులవద్దనున్న ధాన్యాన్ని ప్రభుత్వము సేకరించి మెట్టతాలూకాల ప్రజలకు సప్లయి చేయటానికి పూనుకోలేదు. మాగాణి తాలూకా రైతాంగానికి అవసరమైన జీవితావసర వస్తువులను కంట్రోలు ధరలకందించి, ధాన్యానికి న్యాయమైన కనీసరేటు రూ 11 లు యిచ్చి ధాన్యసేకరణకు పూనుకోక మిల్లు యజమానులకు లాభసాటిగా ధరను రు. 10 లకు కంట్రోలుచేసి, ఎవరూ అమ్మకూడదనీ, కొనకూడదనీ నిరంకుశంగా ప్రభుత్వం ఆజ్ఞాపూరుకొంది. మెట్ట తాలూకాలలోగూడా సంఘటితపోయిప్రభుత్వం డిపోలద్వారా బియ్యం సప్లయి చేస్తుందనే నమ్మకం కూడా లేక, మెట్ట తాలూకాలైన బాపట్ల గుంటూరు రైతాంగం మాగాణి తాలూకాయైన మా తెనాలి తాలూకాకు ఎగబడ్డారు. ధాన్యం రవాణా అవకూడదనే ప్రభుత్వపు నిరంకుశ ఆర్డరు వుండుటవలన అనేక అవస్థలకు లోనై. లంచాలిచ్చి కొద్దికొద్దిగా ధాన్యాన్ని మెట్ట రైతాంగం కొనుక్కోటం సాగించారు. ప్రభుత్వపు కంట్రోలు ధర చాల తక్కువగా వుండుటవలనను. కొనేవారెవరూలేకపోవుటవలన, తమజీవితావసర వస్తువులు కొనుక్కోటానికి డబ్బుఅవసరమై మాగాణి తాలూకాల రైతాంగంలో ఏదో ఒక విధంగా తమ ధాన్యాన్ని అమ్మకోవాలనే ఆదుర్దా ఎక్కువయింది. మెట్ట తాలూకాల రైతాంగం గూడా ప్రభుత్వంమీద నమ్మకం లేక, ఎంత ధరైనాసరే ధాన్యాన్ని కొనుక్కోవాలని ఆదుర్దాపడుతున్నారు. దీని నాధారంగా చేసికొని అనేకమంది వ్యాపారస్తులు వుద్యోగులతో తమకున్న మామూళ్ళ నాధారం చేసికొని యిక్కడ బస్తా 14, 16 రూపాయలవరకు కొని, మధ్యలో 2, 3 రూపాయలు లంచాలు యిచ్చి బయటపడి మెట్టతాలూకాలలో బస్తా రు 20 ల నుండి రు 25 ల వరకు అమ్ముచున్నారు. మెట్ట తాలూకాకు సరిహద్దులో వున్న గ్రామం రైతులకు దాకదాక్యంగా తాలూకా బయటకు తీసికొనిపోగలిగిన అవకాశమున్న ఏరియాల లోను-ధర బస్తా 1 కి, రు 19 ల వరకున్నది. తాలూకా సరిహద్దు దాటించగలిగితే బస్తాకు రు 20 లకు తక్కువగాకుండ రు 25 ల వరకు అమ్ముడుపోతున్నవి. ఈనాడు గ్రామాలలోని అనేకమంది రైతులు యీవిధమైన వ్యాపారం చేస్తున్నారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులుకూడ బియ్యం కొద్దిగా కొనుక్కొని నెత్తి మూటలద్వారా అమ్ముకొని రోజూ 2, 3 రూపాయలు సంపాదించుకుంటున్నారు. ఈ విధంగా విశేషాజ్ఞలెన్ని వున్నప్పటికీ, రైతాంగానికి గిట్టుబాటైన, న్యాయమైన రేటు కంట్రోలు చేయకపోవుటతో ప్రజలంతా విశేషాజ్ఞలను లెక్కచేయకుండా ఎవరిష్టం వచ్చినట్లు వారు నడుచుకుంటున్నారు. ప్రభుత్వపు అసమర్థత, అవకతవకలవలన యీనాడు ఒకే తాలూకాలో ఒకే ధాన్యానికి ఏడెనిమిది మైళ్ళ దూరంలో వున్న గ్రామాలలో ధాన్యం ధర బస్తాకు 5, 6 రూపాయలు తేడా వున్నది.

ఈ పరిస్థితికి కారణమైన అన్యాయపు కంట్రోలు రేటును తొలగించి ధాన్యం బస్తాకు న్యాయమైన కనీస రేటు రు 11 లు నిర్ణయించి, జీవితావసర వస్తువులను కంట్రోలు ధరలకు అందించి ధాన్యసేకరణకు పూనుకోటానికి బదులు ధాన్యసేకరణంతా ఒక్కసారి మిల్లునర్తకుల చేతులలో పెట్టుతూ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఇదివరలో చాటుగాసాగుతున్న యీ వ్యాపారం చాల పెద్ద యెత్తున ప్రారంభమైంది. క్రమంలేకుండా ఇష్టమొచ్చినట్లు వర్తకులు ధరలిచ్చి ధాన్యాన్ని కొంటున్నారు ఈ ప్రకటన వచ్చిన 3, 4 రోజులలోనే తాలూకానుండి సుమారు 30, 40 వేల బస్తాల ధాన్యం బయటకు పోయింది. అన్ని మూలలా ధాన్యం రేటు రు 15 ల వరకు పెరిగింది. మెట్ట సరిహద్దు గ్రామాలలో రు 20 ల దాకా వున్నది.

ఈ తాలూకా దాటించి బస్తా రు 25-0-0 ల వరకు అమ్ముతున్నారు. ఈ వ్యాపారం చిన్నగానో, పెద్దగానో అన్నివర్గాల ప్రజలు రైతులు, కూలీలు, వ్యాపారస్తులు సాగించుతున్నారు. ఎవరైనా పట్టుకుంటారేమోనని సాయుధంగానే బండ్లవెంటపోయి తాలూకా వెలుపలకు సాగనంపి వస్తున్నారు. కొన్ని గ్రామాలలో గ్రామఅవసరాలనుకూడ చూడకుండా అమ్మేస్తున్నారు.

రైతాంగం న్యాయమైన కనీసరేటు రు 11-0-0 లు అడిగి జీవితావసర వస్తువులను కంట్రోలు ధరకిచ్చి ధాన్యాన్ని తీసికొని మెట్టతాలూకాల ప్రజలకు అందివ్వమని ప్రభుత్వాన్ని కోరారు. కాని ప్రభుత్వం ఈ న్యాయమైన కోర్కెకు అంగీకరించకుండా రైతాంగపు అసంతృప్తిని, క్రోధాన్నితన నిరంకుశ ఆర్డర్లతో, మిల్లుయజమానుల సహాయంతో అణచి, ధాన్యసేకరణ చేయగలననుకున్నది. కాని ప్రయోజనంలేకపోయింది, ప్రభుత్వపు ఈ నిరంకుశ ఆర్డరు ఫలితంగా మెట్టతాలూకాల ప్రజలు అంతులేని ధరను మోయాల్సివచ్చింది. ఎంతధరకైనా ధాన్యం దొరుకుతుందనే హామీకూడా ఏమీ లేక ఏరోజుకారోజు తిండికోసం ఎదురుచూడాల్సిన స్థితిలో వున్నారు. మాగాణి తాలూకాలోనున్న ధరకు తేడా బస్తా 1 కి సుమారు 7, 8 రూపాయలు వ్యాపారస్తులు కాజేస్తున్నారు. ఈ పరిస్థితులింకా కొద్ది రోజులుండే మాగాణి తాలూకాలలోని, ధాన్యమంతా వ్యాపారస్తుల చేతుల్లో పడిపోయి ధర అంతులేకుండా పెరిగిపోతుంది. ఇప్పటికే తన నిరంకుశ ఆర్డర్ల ద్వారా ప్రభుత్వం ప్రజలను అనేక అవస్థలకు లోనుగావించి తిండి అందకుండా చేసింది. ఇప్పటికైనా మేల్కొని సరియైన పద్ధతుల నవలంబించి, ప్రజలకు తిండి అందించటానికి పూనుకోకపోతే చాల ప్రమాద పరిస్థితులను ఎదుర్కోవాల్సి వుంటుంది.

లేబరుప్రభుత్వ విధానంపై లేబరుపార్టీ తిరుగుబాటు

విదేశాంగ వ్యవహారాల్లో బ్రిటిష్ లేబరు ప్రభుత్వం అనుసరిస్తూన్న సామ్రాజ్యవాద విధానంపట్ల లేబరుపార్టీలోనే తీవ్రఅసంతృప్తి పెరుగుతూంది. ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోను, ఇతర ప్రజాతంత్రవర్గాల్లోను ఉన్న నిరసన సంగతివేరే చెప్పనక్కరలేదు. నవంబరు రెండవ వారంలో మొట్టమొదటిసారిగా ఇదిపైకి పొక్కింది, లేబరు ప్రభుత్వం ప్రస్తుత విదేశాంగ విధానాన్ని విసర్జించి, ప్రజా స్వామికదేశాలతో సత్సంబంధాలు పెంచుకుంటూ అభివృద్ధికరమైన విధానాన్ని అనుసరించాలని నలభైమంది లేబరుసభ్యులు అప్పుడు కామన్సులో ఒకప్రతిపాదనపెట్టారు. ఈ వ్యతిరేకతను అణచివేయడానికి పార్టీ నాయకులు ముందుగానే ఎంతో ప్రయత్నించారు. కాని లాభంలేకపోయింది. ప్రభుత్వ విధానంగురించి వోటింగు జరిగింది, పైనలభై మందేకాదు, మరొక 60 మంది లేబరు సభ్యులుకూడా ఆ విధానంపట్ల అసమ్మతి సూచకంగా తటస్థంగా కూర్చున్నారు ప్రభుత్వ విధానాన్ని హృదయ పూర్వకంగా బలపరిచింది యుద్ధపిపాసులయిన చర్చిల్ ముఠాయే.

ఆనాటినుంచీ లేబరు పార్టీనాయకవర్గం తమపార్టీలోని వ్యతిరేకతను నిర్మూలించడానికి ఎంతో ప్రయత్నించింది. లేబరు పార్టీ కార్యదర్శి, వ్యతిరేకులపై దుమ్మెత్తిపోస్తూ ఒక కరపత్రంకూడా వేశాడు.

నానాటికీ అధికతర వ్యతిరేకత

కాని, లేబరు ప్రభుత్వం అనుసరిస్తూన్న విధానం బ్రిటన్‌ను, నానాటికీ ఏ స్థితికెస్తుందో లేబరు సభ్యులు గుర్తిస్తున్నారు. సోవియటు పట్లా, నూతన ప్రజాతంత్ర దేశాలపట్లా కక్షకొద్దీ బ్రిటన్ పూర్తిగా అమెరికాపై ఆధారపడుతూంది. దీనిని అవకాశంగా తీసుకొని, అమెరికా దురాక్రమణదారులు ప్రపంచ మార్కెట్టులో బ్రిటన్‌కు ఎక్కడా స్థానం లేకుండా చేయడానికి నిశ్చయించుకున్నారని బ్రిటిషుకమ్యూనిస్టుపార్టీ వెల్లడిచేస్తూవచ్చింది. చైనా, అరేబియా మొదలైన ప్రాంతాల్లో అమెరికాప్రవర్తనను ఉదాహరణగాచూపింది. ప్రస్తుత విధానం ఇతరదేశాల స్వాతంత్ర్యానికే కాకుండా, బ్రిటన్ శ్రేయస్సుకే భంగకరమని నిరూపించింది.

ఇది ఇలా ఉండగా సామ్రాజ్యవాద విధానాన్ననుసరిస్తూ బ్రిటన్, ఈజిప్టు, గ్రీసు, ఇండియా, బర్మా మొదలైన ప్రాంతాల్లో పెద్దపెద్ద సేనలను నిలిపిఉంచింది. తత్ఫలితంగా బ్రిటిషు ఫ్యాక్టరీల్లో మనుషులు కరువయారు. అందువల్లప్రజావసరాలకు కావలసిన వస్తువుల ఉత్పత్తి కుంటుపడింది.

సైనికబిల్లును వ్యతిరేకిస్తూ వోటు

వీటన్నిటి ఫలితంగా, లేబరు మంత్రులూ, నాయకులూ ఎంత పత్తిడి తెచ్చినా తమ పార్టీలో వ్యతిరేకత సన్నగిలలేదు. చివరకు, శాంతి సమయంలో కూడా నిర్బంధ సైనిక సమీకరణ కావాలన్న బిల్లును మొన్న 31 వ తేదీని ప్రభుత్వం ప్రతిపాదించినప్పుడు, దానిని త్రోసివేయాలని కొంతమంది లేబరు సభ్యులు సవరణ ప్రతిపాదించారు.

ప్రభుత్వ ప్రతిపాదనను బలపరుస్తూ కామన్సులో మాట్లాడింది, యీసారి కూడా చర్చిల్ ముఠాయే. లేబరుపార్టీలోని వ్యతిరేకులను "నైతిక పతన మయినవారు" అనియున్న ఎదుర్కోడానికి నిపాని చర్చిల్ తిట్టిపోశారు. సోవియటును ఈ బిల్లు అవసరమంటూ బెదిరించాడు.

మానవులకోసం ఎగబడుతూన్న పెట్టుబడిదారీ వర్గాలు తలపెట్టే యుద్ధాల్లో మన యువకులను ఆహుతి చేయడానికే ఈ బిల్లు ఉపయోగపడుతుంది"ని రైస్‌డేవిస్ అనే లేబరు సభ్యుడు ఖండించాడు. "ప్రపంచ శాంతిపట్ల లేబరు ప్రభుత్వానికి విశ్వాసం లేకపోవడమే ఈ బిల్లులో కనబడుతూంది," అని ఫ్లారెన్స్‌పాటన్ అనే లేబరు సభ్యురాలు విమర్శించింది.

వోటింగులో 73 మంది లేబరు సభ్యులు వ్యతిరేకంగా వోటు చేశారు. లిబరల్‌పార్టీవారు, తదితరులు మరొక 12 మంది వ్యతిరేకించారు. 386మంది అనుకూలంగా వోటు చేశారు. వీరిలో 131 మంది చర్చిల్ ముఠా. లేబరు సభ్యులు లేబరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వోటు చేయడం యిదే మొట్టమొదటిసారి.

ప్రస్తుత ఆర్థిక క్లిష్టపరిస్థితుల్లో ఈ అవసరబిల్లు యీకూడదనే కొద్దిమంది వ్యతిరేకుల్లో చీలదీయడానికి లేబరు ప్రభుత్వం వెంటనే ఒక ఎత్తు వేసింది. నిర్బంధ సమీకరణ కాలాన్ని 8 మాసాలనుండి ఏడాదికి తగ్గిస్తూ, తన బిల్లుకు తానే ఒక సవరణ పెట్టింది. దీనిపై త్వరలో చర్చ జరుగుతుంది.

ఏదిఏలాగున్నా, నానాటికీ పెరుగుతూన్న ఈ వ్యతిరేక ప్రభావం త్వరలోనే కనబడవచ్చునని కొంతమంది అనుకుంటున్నారు.

హిగిన్‌బాథమ్స్‌లో 'ప్రజాశక్తి'

ప్రజాశక్తి దినపత్రికను బెజవాడ, గుంటూరు, గుడివాడ, తెనాలి, ఏలూరు, గోదావరి, సామర్లకోట, ఒంగోలు, గూడూరు, గుంటకల్, బళ్ళారి, విజయవాడ, తిరుపతి రైల్వే స్టేషన్లలోని హిగ్గింబాదమ్స్ పుస్తకశాలలో అమ్మడానికి ఏర్పాట్లు చేశాం. పాఠకులు గమనించ ప్రార్థన.

— మేనేజరు.

చందాదారులకు

చందాదబ్బు మనియార్డరు చేయునప్పుడు కూపన్‌లో అడ్రస్ వివరంగా వ్రాయాలి. దినపత్రికకైనదీ, వారపత్రికకైనదీ తెలియజేయాలి. చందాదారులు జరుపు ఉత్తరప్రత్యుత్తరాలలో చందా నెంబరు తప్పక తెలియచేయండి. లేనిచో వెంటనే చర్యతీసుకోలేము.

— మేనేజరు.



రైతు మొరలాలకించవలసిన రాజన్ తిండిదొంగ జమీందార్ల ఒడిలో

ప్రస్తుత కొట్లాటలు బ్రిటిష్ కుట్రల ఫలితమే

యూరప్‌లోని భారతీయ విద్యార్థుల తీర్మానం

బ్రిటన్‌లోని, యూరప్ దేశాల్లోని భారతీయ విద్యార్థి సంఘాలు లండన్‌లో సమావేశం జరిపాయి. బ్రిటిష్ సామ్రాజ్యవాద విధానాన్ని ఖండిస్తూ ఈ సమావేశం ఒక తీర్మానం చేసింది.

"ప్రస్తుతం భారతదేశాన్ని కల్లోలం పరుస్తున్న మతకలహాలు బ్రిటిష్ దుష్పరిపాలన ఫలితమే. మత విభేదాలను అవకాశంగా తీసుకొని బ్రిటన్ ఈ కలహాలను రెచ్చగొట్టింది.

"అన్నదమ్ముల మధ్య ఈ మారణహోమాన్ని అంతమొందించడానికి శక్తికొలది ప్రయత్నించవలసిందని భారత నాయకులను వేడుకొంటున్నాము. అందరూ కలిసి, అందరికీ అంగీకారమైన స్వతంత్ర రాజ్యాంగ ప్రణాళికను తయారు చేయాలని కోరుతున్నాము" అని ఈ తీర్మానం తెలిపింది.

వలసదేశాల స్వాతంత్ర్యం గురించి మరో తీర్మానం చేశారు. సామ్రాజ్యవాద ప్రభుత్వాలు తమ పెత్తనం నిలబెట్టుకోడానికి సాగిస్తున్న ప్రయత్నాలను ఈ తీర్మానం ఖండించింది. ఆ దేశాలనుండి భారత సేనలను తొలగిస్తామని ఇండియా ప్రభుత్వం చేసిన వక్తవ్యాన్ని అభినందించింది.

వ్యక్తుల ప్రభుత్వాన్ని ఖండిస్తూ, ఇంకొక తీర్మానం చేశారు. దక్షిణాఫ్రికాలో తిండిలేక లక్షలకొలది ప్రజలు అవస్థ పడుతూంటే రాజుగారి సంబరానికి కోట్ల ఖర్చుపెట్టడాన్ని ఖండించింది. ఈ భాగాన్ని అక్కడున్న విద్యార్థులు వ్యతిరేకిస్తూ ఒక సవరణ పెట్టారు. ఆ సవరణ ఓడిపోయింది.

సోవియట్ యువజన ప్రతినిధులు, సైప్రస్ విద్యార్థులు, సౌహార్ద ప్రతినిధులుగా వచ్చిన వారిలో కొందరు, ఆచార్య కృపలానీ, పి. సి. జోషీగార్లు సమావేశానికి సందేశాలు పంపారు.

(2 వ పేజీ తరువాయి)

ఈ వివాదాన్ని కేవలం సిక్కులోని మతదురహంకారులలాగా "పెద్ద పాకిస్తాన్ నిర్మించుకోవాలనే దృష్టితో చూడరాదు. కేవలం తగాదాలకు మూలమైన విభజనను పరిష్కరించడం కోసం బ్రిటిష్ ప్రణాళికను కాంగ్రెసు నాయకులు ఒప్పుకున్నట్లు అయితే పంజాబును విభజించవలసిన అవసరం లేదు. "పంజాబ్ ఒకే రాష్ట్రం, మేమంతా పంజాబీలం" అనే నినాదంతో ఐక్యంగా ప్రతిఘటించేట్లు చేయాలి.

సామాన్య ప్రజానీకం పూనుకొని నడిపే సంయుక్త కార్యక్రమం ద్వారానే పంజాబు రక్షింపబడగలదు. ఆ సామాన్య ప్రజా కార్యక్రమం అభివృద్ధి నిరోధకులైన, అంతఃకలహ ప్రేరకులైన నాయకులను బయటికి త్రోసివేయాలి. ప్రతి పార్టీలోని అభ్యుదయ వాంఛకులైన ఉత్తములతో సంయుక్త మంత్రివర్గాన్ని నిర్మించాలి. ఆ మంత్రివర్గం కార్మికులకు జీవితానికి తగిన వేతనం, రైతుకు భూమి హామీఇస్తూ ప్రజాహిత కార్యక్రమాన్ని అమలుజరపుతామని వాగ్దానం చెయ్యాలి. ఇదొక్కటే పంజాబును రక్షించగల మార్గం.

• అలాంటి పంజాబు భారతీయ రక్తస్రవంతిలో అంతర్భాగం కాదేమో సామ్రాజ్యవాదుల క్రీడాంగణం కాదు. భారతదేశ స్వతంత్రాన్ని సమైక్యతను కోరే శక్తులకు బలవత్తర స్థావరంగా పంజాబు నిలబడగలదు.

• అలాంటి ముస్లిం హిందూ సిక్కుల సంయుక్త పంజాబులో, పంజాబీ భాష మాట్లాడేవారందరూ చేరుతుంటారు. ఆ పంజాబును బ్రిటిషువారు పైనుంచి కేంద్రాలను నిర్మించడం వల్లనే విచ్ఛిన్నం చేయటానికి ఆంధ్ర తదితర దేశాన్ని విభజించడం కోసం పూనుకొని, స్వతంత్ర సంయుక్త భారతదేశాన్ని బలపరిచేవిధంగా తన భవిష్యత్తును తాను నిర్ణయించుకొనేందుకు జాతీయ స్వయంనిర్ణయ హక్కు ఉంటుంది. అలాంటి సంయుక్త పంజాబ్ అప్పుడు ఏర్పడగలుగుతుంది.

ఆహార సమస్య మీద గోరఖ్‌పూర్ రైల్వే కార్మికుల సమ్మె

3 వేలమంది కార్మికుల ప్రదర్శనాలు

గోరఖ్‌పూర్, ఏప్రియల్ 4

గోరఖ్‌పూర్‌లోని రైల్వే వర్కుషాప్ కార్మికులు మూడువేలమంది తమకు "ఇస్తూన్న ఆహారపదార్థాలు మంచివికావు, సరిపడటంలేదు, సకాలంలో ఇవ్వడంలేదు" అని నిరసన తెల్పుతూ నేటి ఉదయం సమ్మె ప్రారంభించారు. నగరంలో ఊరేగింపులూ, ప్రదర్శనాలూ జరిపారు. తర్వాత రైల్వే స్టేషనువద్ద పికెటింగు ప్రారంభించారు. ఉక్కురావడం, పోవడం కూడ నిలిచిపోయింది.

జిల్లామాజిస్ట్రేటు, ఇతర అధికార్లు సాయుధ పోలీసు దళాలతో స్టేషన్ వద్దకు పరుగెత్తి వచ్చారు.

అధికారులు, కాంగ్రెసువాదులు కార్మికులను సమ్మె మానిపించాలని చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. సమ్మె సాగుతుంది.

పల్నాడు తాలూకాలో ఆకలి యాత్ర

పిడుగురాళ్ళ మార్చి 31

ది 30—3—47 పల్నాడు తాలూకా పిడుగురాళ్ళలో శ్రీ రామసమినాయుడు ప్రభృతుల సహాయంతో గడపలేక 210 మంది ఆకలియాత్ర బయలుదేరి, తమ పస్తులను గురించి అధికారులకు చెప్పుకున్నారు. దానికి అధికార్లు తాత్కాలికముగా రెండురోజులకు రేషన్ ఇచ్చారు.

పల్నాడు తాలూకా అంతటా రెండు మాసములనుండి తిండిగింజలు. రేషన్ డిపోలలో దొరకక వందలమంది తిండి తినక గడుపుతూయున్నారు. ప్రభుత్వం ఇంతవరకు యేమీ సౌకర్యం కలుగచేసుకోవడం లేదు. ఇతర చోట్లనుండి తిండిగింజలు తెప్పించుటలేదు. తాలూకా వస్తులు అపివర్లు సేకరించిన ధాన్యమునుకూడా ఇంతవరకు వసూలు చేయలేదు. అధికార్లు ధాన్యసేకరణకు పూనుకోక నిర్లక్ష్యంగా వుంటున్నారు. ఉదాహరణకు పిడుగురాళ్ళ ప్రక్క బ్రాహ్మణపల్లిలో కనీసము 60 పుట్ల ధాన్యంయున్నది. టి. యస్. ఓ. ప్రొక్యూరు చేసినవి 60 బస్తాలు, రైతులు ఇచ్చినది 20 బస్తాలు. ఇటువంటి గ్రామాలు తాలూకాలో లెక్కలేనన్ని వున్నప్పటికీ తాలూకా అధికారులు ప్రొక్యూరు చేయడానికి ముందుకు రావటంలేదు. తాలూకా రేషనింగ్ నెండినాంలో పూర్తిగా దెబ్బతినే సూచనలు కనబడుతున్నాయి. పొట్టగింజలు, పరిగెలు, కొర్రలు మొదలైనవి రూపాయకు మానెడు, ఒయ్యింతవ్వేదు అమ్ముతున్నారు. దొంగవ్యాపారస్తులు పైపరిస్థితిని తీవ్రతరం చేయుటానికి ప్రయత్నాలు చేస్తూయున్నారు.

ఈ పరిస్థితులు ప్రజలను భయకంపితుల్ని చేస్తూ వున్నాయి. ఆహారశాఖాధికార్లు వెంటనే ధాన్యసేకరణకు పూనుకొని తాలూకాను ఆహార సంక్షోభంనుండి కాపాడవలెనని కోరుతూ, పిడుగురాళ్ళ ఆహార కమిటీ సభ్యులు పి. ఆనందరావుగారు వ్రాస్తున్నారు.

Edited, Printed & Published by Karravadda Rajagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.

END OF ISSUE